WWW.KALAMNIGHA.COM
# కలం నిఘా
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : సోమవారం, 24 జూన్ 2024
సంపుటి: 14, సంచిక: 80, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## అరుదైన ఘనత సాధించిన ఇస్రో
"పుష్పక్" రీ యూజబుల్ లాంచ్ వెహికల్ ప్రయోగం సక్సెస్



02

## మరో రెండు రోజులు భారీ వర్షాలు



02

## నాడు అందరికీ అని...
# నేడు కొందరికేనా?
### నాడు లోన్ తెచ్చుకోమన్నారు నేడు కొర్రీలు పెడుతున్నారు



500 సిలిండర్ పథకానికి దూరం చేశారు
నిన్న 200 యూనిట్ల పథకానికి ఎసరు పెట్టారు
రుణమాఫీ లక్ష్యం 39 వేల కోట్లు
31 వేల కోట్లకు తగ్గించారు
లక్షల మందికి శఠగోపం పెట్టే కుటిల ప్రయత్నం
ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్‌పై కేటీఆర్ మండిపాటు
సీఎం అంటే కటింగ్ మాస్టరా కొత్త నిర్వచనమా
రేవంత్‌ను ప్రశ్నించిన కేటీఆర్

**హైదరాబాద్ జూన్ 23 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సీఎం అంటే కటింగ్ మాస్టరా అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. ప్రతి పథకంలో లబ్ధిదారుల సంఖ్యకు కోతపెట్టడమే లక్ష్యమా,సీఎం అనే పదానికి ఇదే సరికొత్త నిర్వచనమా అంటూ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు. నాడు పరుగు పరుగున వెళ్లి రైతులను లోన్ తెచ్చుకోమన్నారని నేడు రెండు లక్షల రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రూ.39వేలకోట్లు ఇప్పుడు రూ.31వేల కోట్లకు కటింగ్ పెట్టి కుదించారన్నారు. పాసు బుక్కులు లేవనే నెపంతో లక్షల మందికి శఠగోపం పెట్టే కుటిల ప్రయత్నం చేస్తే సహించ మన్నారు. రేషన్ కార్డు సాకు చూపి లక్షల మందికి మొండి చెయ్యిచ్చే కుతంత్రం చేస్తే భరించమన్నారు. ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారని కొంతమందికి చిన్నపాటి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారని ఇంకొంత మందికి శూన్య హస్తం చూపే చీకటి పన్నాగాన్ని చూస్తూ ఊరుకునేది లేదన్నారు. మొన్న లక్షలాది మందిని రూ.500 సిలిండర్ పథకానికి దూరం చేశారని,నిన్న 200 యూనిట్ల పథకానికి ఆంక్షలు పెట్టి ఆగమాగం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు రెండు లక్షల రుణమాఫీని కూడా మిగతా2లో..

## ఒకే చోట గురుకుల విద్యాలయాలు
### రేవంత్ సమీక్షలో నిర్ణయం




హైదరాబాద్ జూన్ 23 (నిఘా న్యూస్): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకుల పాఠశాలలను వేర్వేరు చోట్ల కాకుండా ఒకే ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టింది. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో /ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌లు నిర్మిస్తారు. తొలుత పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్, మధిర మిగతా2లో..

## ముగిసిన నీట్ రీ-ఎగ్జామ్..
### దాదాపు సగం మంది గైర్హాజరు



న్యూఢిల్లీ, జూన్ 23 (నిఘా న్యూస్): నీట్ పరీక్షలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వెల్లువెత్తుతోన్న వేళ సుప్రీంకోర్టు ఆదేశాలతో గ్రేస్ మార్కులు కలిపిన అభ్యర్థులకు నిర్వహించిన నీట్ రీ-ఎగ్జామ్ ముగిసింది. ఆదివారం (జూన్ 23న) జరిగిన ఈ పరీక్షకు దాదాపు సగం మంది డుమ్మా కొట్టారు! ఏడు మిగతా2లో..

## నేటి నుంచి పార్లమెంట్ సమావేశాలు
### తొలిరోజే ప్రధాని సహా 280 మంది ఎంపీల ప్రమాణస్వీకారం



న్యూఢిల్లీ, జూన్ 23 (నిఘా న్యూస్): 18వ లోక్‌సభ తొలి సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ 24 ఉదయం 11 గంటలకు లోక్‌సభ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ముందుగా కొత్త ఎన్నికైన ఎంపీల చేత ప్రమాణ స్వీకారం చేయిస్తారు. మొదట ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన కేబినెట్ మంత్రుల చేత మిగతా2లో..



## పాడికి మంత్రి పొన్నం
# లీగల్ నోటీసులు

హైదరాబాద్ జూన్ 23 (నిఘా న్యూస్): ఫ్లై యాష్ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై నిరాధార ఆరోపణలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, పలు న్యూస్ ఛానెల్స్, పత్రిక లకు లీగల్ నోటీసులను అడ్వకేట్ ఈటోరు పూర్ణచందర్ రావు జారీ చేశారు. ఫ్లై యాష్ అనేది ఎన్టీపీసీ నుండి ఉత్పత్తి అవుతుంది. అది వినియోగించుకోవడానికి వీలుండదన్నారు. దీనిని టెండర్ల ప్రక్రియ ద్వారా ఉచితంగా సప్లై చేస్తారన్నారు. ఈ ఫ్లై యాష్ ను రోడ్ల నిర్మాణానికి ,బ్రిక్స్ తయారీ కి ఉపయోగిస్తారని తెలిపారు. ఈ ఫ్లై యాష్ రామగుండం నుండి వివిధ ప్రాంతాలకు వెళ్తుందన్నారు. ఈ లారీలలో ఎంత ఫ్లై యష్ పోతుంది అనేది అన్లోడ్ ఎన్టీపీసీ మాత్రమే చూసుకుంటుందన్నారు. ఫ్లై యాష్ ఎక్కడ మిగతా2లో..

## డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్
# వయనాడ్
### రాహుల్ భావోద్వేగ లేఖ



**న్యూఢిల్లీ, జూన్ 23 (నిఘా న్యూస్):** తాజా సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలి, కేరళలోని వయనాడ్‌స్థానాల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీవయనాడ్ స్థానాన్ని వదులుకోవాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. త్వరలో అక్కడ జరగబోయే ఉపఎన్నికలో ఆయన సోదరి ప్రియాంక గాంధీ బరిలోకి దిగనున్నారు. ఈ నేపథ్యంలో వయనాడ్ ప్రజలను ఉద్దేశిస్తూ భావోద్వేగ లేఖ రాశారు. తన నిర్ణయాన్ని మీడియాకు చెప్పేందుకు చాలా బాధపడినట్లు వెల్లడించారు. తాను విపత్కర పరిస్థితుల్లో ఉన్న మిగతా2లో..



## బీఆర్ఎస్‌కు ఊహించని షాక్..
### కాంగ్రెస్‌లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్..

హైదరాబాద్, జూన్23(నిఘా న్యూస్): బీఆర్ఎస్‌కు షాకుల మీద షాకులిస్తున్నారు ఆ పార్టీ ఎమ్మెల్యేలు. రాత్రికి రాత్రే పార్టీలు మార్చి ఊహించిన ట్విస్టులు ఇస్తున్నారు. శనివారం రోజునే (జూన్22న) మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే.. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకోని షాక్ ఇవ్వగా.. ఆదివారం రోజు (జూన్ 23న) జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హస్తం మిగతా2లో..

## పద్మశ్రీ సకిని రామచంద్రయ్య
# అనారోగ్యంతో మృతి



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 23 (నిఘా న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బాయ్ కూనవరం. ప్రాంతానికి చెందిన సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో కొద్దిసేపటి క్రితం మృతి చెందారు కోయ వర్గానికి చెందిన సకిని రామచంద్రయ్య మేడారం జాతరలో సమ్మక్క సారలమ్మని తన మేళంతో ప్రచారాన్ని కొనసాగించేవాడు మిగతా2లో..

## మియాపూర్ చందానగర్
# పరిధిలో 144 సెక్షన్

**మియాపూర్‌జూన్ 23 (నిఘా న్యూస్):** మియాపూర్, చందానగర్ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉందని సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతీ అన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించడానికి వచ్చిన వారిని ఖాళీ చేయించామన్నారు.నిన్న పోలీసులపై కొంత మంది రాళ్లు విసిరారని తెలిపారు. లా అండ్ ఆర్డర్ తప్పేలా వ్యవహరించారని మండిపడ్డారు. వారిపై కేస్ లు నమోదు చేసామన్నారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకోవచ్చు అని ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. దీనికి వెనుక ఉన్న వారిపై కేస్ లు నమోదు చేశామన్నారు. ప్రభుత్వ భూమి కాబట్టి నేటి నుండి ప్రత్యేక భద్రత ను ఏర్పాటు చేసామన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించు కోవచ్చు అని వచ్చే మిగతా2లో..







## నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీపై
# సీబీఐ కేసు నమోదు

న్యూఢిల్లీ, జూన్ 23 (నిఘా న్యూస్): ఎంబీబీఎస్ సహా యూజీ వైద్య విద్యా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన నీట్ యూజీ-2024 పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) మిగతా2లో..

## నాడు అందరికీ అని... నేడు కొందరికేనా?

(మొదటిపేజీ తరువాయి)

ఎగొట్టేందుకు లక్షలాది మంది రైతులకు ఎగనామం పెడతామంటే కుదరదన్నారు. నాట్ల నాడు ఇవ్వాల్సిన రైతు బంధుకు ఇప్పటికీ దిక్కులేదని ఓట్ల పండగ ముగిసినా ఎకరానికి రూ.7500ల రైతు భరోసాకు అడ్రస్సే లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రచారంలో 'అందరికీ అన్నీ' అన్నారని అధికారంలోకి రాగానే 'కొందరికే కొన్ని' అంటూ కోతపెడుతున్నారని ఎద్దేవా చేశారు. రుణమాఫీపై మాట తప్పినా మడమ తిప్పినా లక్షలాది రైతు కుటుంబాల తరపున ప్రశ్నిస్తాం పోరాటం చేస్తామంటూ ఆయన ఎక్స్(ట్విట్టర్) వేదికగా స్పందించారు.

## పాడికి మంత్రి పొన్నం లీగల్ నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

లోడింగ్ అవుతుందో అక్కడ అడగల్సింది పోయి హుజురాబాద్ లో కౌశిక్ లారీలను ఆపి మంత్రిపై ఆరోపణలు చేశారని తెలిపారు. కానీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆ లారీల్లో ఓవర్ లోడ్ తో వెళ్తుందని ప్రతి లారికి డబ్బులు తీసుకుంటూ పంపిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ పరువుకు భంగం కలిగేలా నిరాధార ఆరోపణలు చేశారని తెలిపారు. ఫ్లై యాష్ అనేది రోజుకు వేల మెట్రిక్ టన్నులు వెళ్తుంటాయి..అది అధికారులు చూసుకుంటారు.అది పంపిస్తున్న ఎన్టీపీసీ చూసుకుంటుందని అన్నారు. అది టెండర్ ద్వారా ఎవరైతే తీసుకుంటున్నారో వాళ్ళు చూసుకుంటారని తెలిపారు. కానీ వ్యక్తిగత కక్ష తో రాజకీయంగా ఎదుర్కోలేక మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన ఆరోపణలకు గానూ అడ్వకేట్ పూర్ణచందర్ రావు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి లీగల్ నోటిసులు జారీ చేశారని తెలిపారు. అది ప్రసారం చేసిన టీ న్యూస్ ఛానెల్ తో పాటు నమస్తే తెలంగాణ దిన పత్రిక కు కూడా ఈ లీగల్ నోటిసులు పంపించారు.

## మియాపూర్, చందానగర్ పరిధిలో 144 సెక్షన్

(మొదటిపేజీ తరువాయి)

వదంతులు నమ్మవద్దన్నారు. దాదాపు వెయ్యి మంది ఫోర్స్ ని ల్యాండ్ దగ్గర పెట్టామన్నారు. ఈ పరిసరాల్లో అనుమానస్పదం గా తిరిగితే అరెస్ట్ లు ఉంటాయని తెలిపారు. దీంతో మియాపూర్ లోని సర్వే నెంబర్ 100, 101 వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు.

వెయ్యి మంది పోలీసులతో భద్రతను అధికారులు ఏర్పాటు చేశారు. భూమి చుట్టూ ఉన్న రోడ్ల వద్ద బారికెట్లు వేసి లోపలికి ఎవరిని అనుమతించమని క్లారిటీ ఇచ్చారు. 450 ఎకరాలు ప్రభుత్వ భూమి హెచ్ఎండిఏ ఆధీనంలో ఉందని ఎస్టేట్ ఆఫీసర్ పేర్కొన్నారు. కావాలని కొంతమంది వదంతులు సృష్టించి గుడిసెలు వేసుకోవచ్చని వాట్సప్ లలో పెట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక వర్గానికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చి ఆక్రమించడానికి ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ల్యాండ్ మొత్తం గుట్టలతో అడవి లాగ ఉండడంతో ఇంకా కొంతమంది చెట్ల కింద బండరాయలు కింద ఉన్నవారిని గుర్తించి బయటకు పోలీసులు పంపించారన్నారు. డ్రోన్ కెమెరాలు సహాయంతో రెండు సర్వే నెంబర్లలో ఉన్న భూమిలో జల్లెడ పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే భూ ఆక్రమణ కేస్ లో 20మంది పై కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. సంఘటనా స్థలానికి సీపీ అవినాష్ మొహంటీ చేరుకుని ఎటువంటి ఆటంకాలు జరగకుండా పరిశీలిస్తున్నారు.

## పద్మశ్రీ సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి

(మొదటిపేజీ తరువాయి)

తన 15 గిరిజన భాషలో మేళతాళాలు వాయిస్తూ ఉండి వ్యక్తి రామచంద్రయ్య ప్రతిభను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించింది ఆనాటి రాష్ట్రపతి రామ్నాథ్ కోయంక సకిన రామచంద్రయ్యకు పద్మశ్రీ అవార్డుని అందించారు కాగా రామచంద్రయ్యకు తెలంగాణ ప్రభుత్వం కూడా కోటి రూపాయల నజరానా ఇంటి స్థలాన్ని ప్రకటించింది గత కొన్ని రోజులుగా రామచంద్రయ్య అనారోగ్యంతో ఉన్నారు కొద్దిసేపటి క్రితం రామచంద్రయ్య మృతి చెందినట్లు కొడుకు తెలిపారు.

కోయ తెగల చరిత్రను, విశిష్టతను గానం చేస్తూ, కోయ సంస్కృతి - సంప్రదాయాలను కాపాడుతున్న రామచంద్రయ్యకు కేంద్ర ప్రభుత్వం 2022లో 'పద్మశ్రీ' పురస్కారం ప్రకటించింది.. తద్వారా మారుమూల అటవీప్రాంతాల్లో ప్రదర్శించే అరుదైన కళాకారుడికి, దేశవ్యాప్తంగా గుర్తింపు దక్కింది. డోలి కులస్థులు భద్రాచలం, ఏటూరునాగారం, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో ఉన్నా.. తెలుగు రాష్ట్రాల్లో కోయ తెగల వంశ చరిత్రను చెప్పే ఏకైక కళాకారుడు రామచంద్రయ్యే.

## ముగిసిన నీట్ రీ-ఎగ్జామ్..

(మొదటిపేజీ తరువాయి)



సెంటర్లలో మొత్తం 1,563 మందికి మళ్లీ పరీక్ష నిర్వహించగా.. 813 మంది మాత్రమే హాజరయ్యారు. 750మంది గైర్హాజరైనట్లు ఎన్టీఏ అధికారులు వెల్లడించారు. వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీ 2024 పరీక్షా ఫలితాల్లో ఏకంగా 67మందికి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు రావడం పట్ల అనుమానాలు వ్యక్తమైన విషయం తెలిసిందే. దీంతో కొందరు అభ్యర్థులు, పలు సంస్థలు కోర్టును ఆశ్రయించడంతో ఈ వివాదం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పరీక్ష రోజున కొన్ని కేంద్రాల్లో సమయం కోల్పోయిన అభ్యర్థులకు గ్రేస్ మార్కులు కలిపినట్లు ఎన్టీఏ చెప్పింది. దీనిపై స్పందించిన సర్వోన్నత న్యాయస్థానం గ్రేస్ మార్కులు కలిపిన 1,563 మందికి మళ్లీ పరీక్ష నిర్వహించాలన్న ఆదేశాల మేరకు అధికారులు ఆదివారం పరీక్ష నిర్వహించారు.

అలాగే, నీట్‌లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో బిహార్‌లోని పలు సెంటర్లలో మే 5న పరీక్షకు హాజరైన వారిలో 17మందిని డిబార్ చేసినట్లు ఎన్టీఏ ఆదివారం ప్రకటించింది. పరీక్షలో అక్రమ పద్ధతులకు పాల్పడినందుకు తొలుత 63మంది అభ్యర్థుల్ని డిబార్ చేయగా.. శనివారం గుజరాత్‌లోని గోధ్రాలో మరో 30మందిని అధికారులు డిబార్ చేశారు. ఇదిలా ఉండగా.. ఎన్టీఏ వెబ్‌సైట్, ఇతర వెబ్ పోర్టల్స్ అన్నీ పూర్తిగా సురక్షితంగానే ఉన్నాయని ఎన్టీఏ అధికారులు స్పష్టం చేశారు. వెబ్‌సైట్‌లు హ్యాక్ అయ్యాయంటూ తప్పుడు కథనాలు వస్తున్నాయని.. అదంతా తప్పుదారి పట్టించే సమాచారమేనంటూ 'ఎక్స్' వేదికగా వివరణ ఇచ్చారు.

# అరుదైన ఘనత సాధించిన ఇస్రో

### "పుష్పక్" రీ యూజబుల్ లాంచ్ వెహికల్ ప్రయోగం సక్సెస్



**న్యూఢిల్లీ, జూన్ 23 (నిఘా న్యూస్):** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తన పునర్వినియోగ ప్రయోగ వాహనం-ఎల్ఎక్స్-03 (ఆర్ఎల్వి-లెక్స్-03) 'పుష్పక్'ను వరుసగా మూడోసారి విజయవంతంగా ల్యాండ్ చేయడం ద్వారా గొప్ప విజయాన్ని సాధించింది. పునర్వినియోగ ప్రయోగ వాహనాన్ని ల్యాండింగ్ చేయడంలో విజయం సాధించిన తర్వాత, 'పుష్పక్' కక్ష్య రీ-ఎంట్రీ పరీక్షను నిర్వహించడానికి ఇస్రోకు ఇప్పుడు మార్గం సుగమం అయ్యింది. క్లిష్ట పరిస్థితుల్లో అధునాతన స్వయంప్రతిపత్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తూ 'పుష్పక్' ఖచ్చితమైన క్షితిజ సమాంతర ల్యాండింగ్‌ని అమలు చేసిందని ఇస్రో ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

బెంగళూరుకు 220 కిలోమీటర్ల దూరంలోని చిత్రదుర్గ జిల్లాలోని చల్లకెరె వద్ద ఉన్న ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్‌లో ఈ పరీక్ష జరిగింది. భారత వైమానిక దళానికి చెందిన చినూక్ హెలికాప్టర్ ద్వారా పుష్పక్‌ను 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి రన్‌వేపై స్వయంప్రతిపత్తి ల్యాండింగ్ కోసం విడుదల చేశారు. రెండవ ప్రయోగంలో, పుష్పక్ 150 మీటర్ల క్రాస్ రేంజ్ నుండి విడుదల చేయడం జరిగింది. ఈసారి క్రాస్ రేంజ్ ను 500 మీటర్లకు పెంచారు. హెలికాప్టర్ నుండి పుష్పక్ విడుదలైనప్పుడు, అది ల్యాండింగ్ వేగం గంటకు 320 కి.మీ కంటే ఎక్కువగా ఉంది. బ్రేక్ పారాచూట్ సహాయంతో, టచ్ డౌన్ కోసం దాని వేగాన్ని గంటకు 100 కి.మీ. కు తగ్గించారు. ఆకాశంలో 4.5 కి.మీ ఎత్తునుంచి దిగింది పుష్పక్. పుష్పక్ విజయవంతానికి కృషి చేసిన శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు ఇస్రో చీఫ్ సోమ్‌నాథ్.

ఆర్ ఎల్ వి ప్రాజెక్ట్ అనేది ఇస్రో ముఖ్యమైన ప్రయోగం. ఇది అంతరిక్షంలో మానవ ఉనికిని భారతదేశం ఆశయాలను నెరవేర్చడానికి అవసరమైన సాంకేతికతను అందిస్తుంది. పునర్వినియోగ ప్రయోగ వాహనం ద్వారా అంతరిక్షంలోకి తక్కువ ఖర్చుతో యాక్సెస్‌ను పొందుతుంది. అంటే అంతరిక్షంలో ప్రయాణించడం చౌకగా మారుతుంది. ఈ ఉపగ్రహంతో ప్రాజెక్టను ప్రారంభించడం చౌకగా ఉంటుంది. ఎందుకంటే దీనిని తిరిగి ఉపయోగించుకోవచ్చు.

భూ కక్ష్యలో తిరుగుతున్న ఏదైనా ఉపగ్రహంలో ఏదైనా లోపం ఉంటే, ఈ లాంచ్ వెహికల్ సహాయంతో దానిని నాశనం కాకుండా సరిచేయవచ్చు. అంతే కాకుండా జీవశాస్త్రం, ఫార్మాకు సంబంధించిన పరిశోధనలను జీరో గ్రావిటీలో చేయడం సులభతరం అవుతుంది. మొదటి ల్యాండింగ్ ప్రయోగం 2 ఏప్రిల్ 2023న, రెండవది 22 మార్చి 2024న జరిగింది. ఇది చివరి ల్యాండింగ్ ప్రయోగం, ఇది విజయవంతమైంది. ఇప్పుడు ఇస్రో ఈ ప్రయోగ వాహనం కక్ష్య రీ-ఎంట్రీ పరీక్షను నిర్వహించనుంది. ఈ సాంకేతికతతో, రాకెట్ లాంచింగ్ చౌకగా మారుతుంది. అంతరిక్షంలోకి పరికరాలను డెలివరీ చేయడానికి తక్కువ ఖర్చు ఉంటుంది.

ప్రయోగ వాహనంలో రెండు భాగాలు ఉంటాయి. మొదటిది రాకెట్, రెండవది దానిపై అమర్చబడిన అంతరిక్ష నౌక లేదా ఉపగ్రహం, దీనిని భూమి కక్ష్య లేదా అంతరిక్షంలోకి ప్రయోగించాలి. రాకెట్ పని అంతరిక్ష నౌక లేదా ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి లేదా భూమి కక్ష్యలోకి పంపడం. ప్రస్తుతం, ఇస్రో రాకెట్ లేదా లాంచ్ వెహికల్‌ను ప్రయోగించిన తర్వాత సముద్రంలో పడవేస్తుంది. అంటే దాన్ని మళ్లీ ఉపయోగించలేం. కానీ అది పని చేస్తున్న రీయూజబుల్ టెక్నాలజీ సహాయంతో రాకెట్‌ను మళ్లీ ఉపయోగించుకోవచ్చు. ఎలోన్ మస్క్ కంపెనీ స్పేస్-ఎక్స్ ఇప్పటికే ఈ టెక్నాలజీని కొనుగోలు చేసింది. పునర్వినియోగ ప్రయోగ వాహనం వెనుక ఉన్న ఆలోచన అంతరిక్ష నౌకను ప్రయోగించడానికి ఉపయోగించే రాకెట్ బూస్టర్‌లను తిరిగి పొందడం. తద్వారా, ఇంధనాన్ని నింపిన తర్వాత, వాటిని మళ్లీ ఉపయోగించవచ్చు. అయితే, పునర్వినియోగ లాంచ్ వెహికల్ నుండి భిన్నంగా ఉంటుంది. పునర్వినియోగ సాంకేతికత రాకెట్ దిగువ భాగాన్ని రక్షిస్తుంది. అయితే ఇస్రో సాంకేతికత మరింత సంక్లిష్టమైన రాకెట్ పై భాగాన్ని కాపాడుతుంది. దాన్ని రికవరీ చేయడం వల్ల ఎక్కువ డబ్బు ఆదా అవుతుంది. ఉపగ్రహాన్ని అంతరిక్షంలో వదిలిన తర్వాత ఇది తిరిగి వస్తుంది.

పునర్వినియోగ లాంచ్ వెహికల్ అంటే ల్యాండింగ్ ప్రయోగాన్ని ఇస్రో పూర్తి చేసింది. ఇప్పుడు విమాన ప్రయోగం స్క్రామ్‌జెట్ ప్రొపల్షన్ ప్రయోగం కి తిరిగి వెళ్లడం రాబోయే రోజుల్లో నిర్వహించడం జరుగుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇస్రో పునర్వినియోగ ప్రయోగ వాహనం 2030 లోపు ఎగరడానికి సిద్ధంగా ఉంటుంది. ఈ లాంచ్ వెహికల్ తక్కువ భూ కక్ష్యలో 10 వేల కిలోల కంటే ఎక్కువ బరువును మోసుకెళ్లగలదు.

# నేటి నుంచి పార్లమెంట్ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రమాణం చేయిస్తారు. అనంతరం కొత్తగా ఎన్నికైన ఎంపీలతో ప్రమాణం చేయిస్తారు. ప్రధాని మోదీ తర్వాత రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత మంత్రి మండలిలోని ఇతర సభ్యులు ఎంపీలుగా ప్రమాణ స్వీకారం చేస్తారు.

ప్రధాని మోదీ కేబినెట్‌లో ఉన్న మంత్రుల్లో 58 మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. కేంద్ర మంత్రి మండలిలోని 13 మంది సభ్యులు రాజ్యసభ ఎంపీలు, ఒక మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు ఏ సభలోను సభ్యులుగా లేరు. లోక్‌సభ ఎన్నికల్లో లూథియానా నుంచి బీజేపీ టికెట్‌పై పోటీ చేసిన బిట్టు ఓడిపోయారు. ప్రధాని మోదీ, ఆయన మంత్రుల తర్వాత ఆంగ్ల అక్షరమాల ప్రకారం రాష్ట్రాల వారీగా ఎంపీలతో ప్రమాణం చేయిస్తారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయం ఉండదు.

అదే విధంగా మొదట మొదటిరోజు అండమాన్ నికోబార్, ఏపీ, అరుణాచల్, అసోం, బిహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ఎంపీల ప్రమాణం చేస్తారు. రెండో రోజు తెలంగాణకు చెందిన ఎంపీల ప్రమాణస్వీకారం, చివరగా



పశ్చిమ బెంగాల్ ఎంపీలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జూన్ 24న పార్లమెంట్ సమావేశాల తొలిరోజు కొత్తగా ఎన్నికైన 280 మంది ఎంపీలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రెండో రోజు అంటే జూన్ 25న కొత్తగా ఎన్నికైన 264 మంది ఎంపీలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఒక్కో ఎంపీ ప్రమాణస్వీకారానికి ఒక నిమిషం సమయం కేటాయిస్తారు. ఆ తర్వాత జూన్ 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక జరగనుంది. జూన్ 27న ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఇటీవలి నీట్ పేపర్ లీక్‌పై ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించినప్పటికీ జూన్ 28న రాష్ట్రపతి ప్రసంగంపై చర్చించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

రాష్ట్రపతి ప్రసంగానికి ప్రతిస్పందనగా ప్రధాని నరేంద్ర మోదీ జూలై 2న లోక్‌సభలో ప్రసంగించనున్నారు. జూలై 3న రాజ్యసభలో మాట్లాడనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఒడిశాలోని కటక్‌కు చెందిన బీజేపీ ఎంపీ భర్త్రీహరి మహతాబ్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు జూన్ 20న తెలిపారు. స్పీకర్ ఎన్నిక జరిగే వరకు ప్రొటెం స్పీకర్‌కు సహాయంగా సురేష్ కోడికున్నిల్, తాళికోట్టై రాజుతేవర్ బాలు, రాధా మోహన్ సింగ్, ఫగ్గన్ సింగ్ కులస్తే, సుదీప్ బందోపాధ్యాయలను రాష్ట్రపతి నియమించారు.

ఇదిలావుంటే, పార్లమెంటు దిగువ సభ అంటే లోక్‌సభలో బీజేపీకి స్పీకర్ పదవి లభించే అవకాశం ఉంది. అయితే డిప్యూటీ స్పీకర్ పదవిని ఎన్‌డీఏ మిత్రపక్షాలలో ఒకరికి ఇవ్వవచ్చు. సాంప్రదాయకంగా ఎప్పుడూ ప్రతిపక్షానికి వెళ్లే డిప్యూటీ స్పీకర్ పదవిని ఇండియా కూటమి డిమాండ్ చేసింది. అయితే 17వ లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ లేరు. అయితే, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి రెండూ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవికి అభ్యర్థుల పేర్లను ప్రకటించలేదు.

# అక్కడ 50 భారీ చెరువులు తవ్వించాలి

### కేంద్ర మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, జూన్23(నిఘా న్యూస్):** వరదలను ఎదుర్కోవడంలో భాగంగా ఈశాన్య రాష్ట్రాల్లో 50 భారీ చెరువులను తవ్వించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశించారు. తద్వారా బ్రహ్మపుత్ర వరదలను మళ్లించవచ్చన్నారు. వర్షాకాలం నేపథ్యంలో నీటి సంరక్షణ, వరదల సమన్నద్ధతపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన ఆయన.. అత్యాధునిక పర్యవేక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఇస్రో అందించే శాటిలైట్ చిత్రాలను సమర్థమంతంగా ఉపయోగించుకోవాలన్నారు. నదుల నీటి మట్టాల ముందస్తు అంచనాల వ్యవస్థను మెరుగుపరచుకోవాలని అన్ని రాష్ట్రాలకు అమిత్ షా



సూచించారు. డ్రైనేజీ వ్యవస్థను రోడ్డు రూపకల్పనలో అంతర్భాగంగా ఉంచుకోవాలన్నారు. వాతావరణం, వర్షపాతం, వరద హెచ్చరికలకు సంబంధించి వివిధ విభాగాలు రూపొందించిన యాప్‌లను ఒకే గొడుకు కిందకు తీసుకురావాలన్నారు. వరద నిర్వహణ కోసం జాతీయ విపత్తు ప్రతిస్పందన సంస్థ జారీచేసే సూచనలను అమలు చేయాలని అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలను ఆద్దేశించారు. మరోవైపు వరదల సమస్యను ఎదుర్కొనేందుకు ఈశాన్య రాష్ట్రాల్లో 50 భారీ చెరువులను తవ్వి నీటిని నిల్వ చేయడం ద్వారా బ్రహ్మపుత్ర వరదలను మళ్లించవచ్చన్నారు. వ్యవసాయం, నీటి పారుదల, పర్యటకాన్ని అభివృద్ధి పరచుకునేందుకు దోహదం చేస్తుందన్నారు. సిక్కిం, మణిపుర్‌లలో వరదలపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని జల్‌శక్తి మంత్రిత్వశాఖ, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థను ఆదేశించారు. విపత్తు నిర్వహణలో మరణాలు లేని విధానానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు బ్రహ్మపుత్ర వరదలతో అస్సాంతో సహా ఈశాన్య రాష్ట్రాలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటుంటాయి. ప్రాణనష్టంతోపాటు వేల హెక్టార్లలో పంట కూడా దెబ్బతింటుంది.ఎంతోమంది నిరాశ్రయులవుతుండటమే కాకుండా రోడ్డు, సమాచార వ్యవస్థ దెబ్బతింటుంది.

## నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీపై సీబీఐ కేసు నమోదు

(మొదటిపేజీ తరువాయి)

ఆదివారం కేసు నమోదు చేసింది. గత నెల ఐదో తేదీన రాసిన నీట్ పరీక్షకు దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు హాజరైన సంగతి తెలిసిందే. నీట్ నిర్వహణలో అవకతవకలపై విద్యాశాఖ అధికారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసింది సీబీఐ. నీట్ పరీక్ష నిర్వాహక సంస్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ సింగ్ ను తొలగించింది. మరోవైపు నీట్ యూజీ 2024 పరీక్షా పత్రం లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై సీబీఐ, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తునకు ఆదేశించాలని పది మంది విద్యార్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో నీట్ యూజీ 2024 పరీక్ష పత్రం లీక్, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై సీబీఐ కేసు నమోదు చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

## డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ వయనాడ్

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో.. వయనాడ్ ప్రజల ప్రేమాభిమానాలే కాపాడాయని అన్నారు. తనకు ఆశ్రయం కల్పించి, ఓ కుటుంబ సభ్యుడిలా చూసుకున్నారన్నారు.

"డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ వయనాడ్.. మీరంతా క్షేమంగా ఉన్నారని ఆశిస్తున్నాను. నేను నా నిర్ణయాన్ని మీడియా ఎదుట చెప్పేటప్పుడు నా కళ్లల్లో బాధను మీరంతా చూసే ఉంటారు. నేను ఎందుకు బాధపడ్డానో తెలుసా? మీ మద్దతు కోరుతూ ఐదేళ్ల క్రితం మిమ్మల్ని కలిశాను. అప్పటికి నేను మీకు పెద్దగా పరిచయం లేకపోయినా.. అందరూ నన్ను నమ్మి గెలిపించారు. అవధుల్లేని ప్రేమాభిమానాలు కురిపించారు. మీరు ఏ వర్గానికి చెందిన వారైనా, ఏ రాజకీయ పార్టీకి మద్దతిచ్చినా, రోజు రోజుకీ నాపై వేధింపులు ఎక్కువైనప్పుడు అండగా నిలిచారు. మీ అనిర్వచనీయమైన ప్రేమే నన్ను రక్షించింది. వరదల సమయంలో ఎదురైన పరిస్థితులను ఎప్పటికీ మర్చిపోలేను. ఒక్కో కుటుంబం తమ జీవితాలను కోల్పోయినా, యావదాస్తులు గంగలో కొట్టుకుపోయినా మీలో ఒక్కరు కూడా హుందాతనాన్ని కోల్పోలేదు. మళ్లీ నన్ను గెలిపించారు. మీ అంతులేని ప్రేమను ఎప్పటికీ గుర్తుంచుకుంటా. వేలాది మంది ప్రజల ఎదుట నా ప్రసంగాలను అనువాదం చేసిన ధైర్యసాహసాలు కలిగిన ధీర యువతుల విశ్వాసాన్ని ఎలా మర్చిపోగలను? పార్లమెంట్‌లో మీ తరఫున గొంతు వినిపించడం నిజంగా ఎంతో సంతోషాన్ని, గౌరవాన్ని ఇచ్చింది.

ఎంతో బాధగా ఉన్నా, వెళ్లక తప్పడం లేదు. మీ అందరి తరఫున పోరాడేందుకు నా సోదరి ప్రియాంక గాంధీ ఉన్నారు. మీరు ఆమెకు అవకాశం ఇస్తే.. మీ ఎంపీగా అద్భుతంగా పని చేస్తారన్న నమ్మకం నాకుంది. రాయ్‌బరేలీలోనూ ఇక్కడిలాగే ఆదరాభిమానాలు చూపించే ప్రజలున్నారు.మీకూ, రాయబరేలి ప్రజలకు ఒకే మాట ఇస్తున్నా.. దేశంలో వ్యాప్తి చెందుతున్న విద్వేషం, హింసపై పోరాడి వాటిని ఓడిస్తా. అత్యవసర సమయంలో మీరు చూపించిన ప్రేమాభిమానాలకు ఎలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియడం లేదు. మీరంతా నా కుటుంబ సభ్యులే. మీ అందరికీ ఎప్పుడూ అండగా ఉంటా.. ధన్యవాదాలు" అంటూ లేఖ ముగించారు.

## ప్రమాద రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే నా లక్ష్యం

### మంత్రి రాం ప్రసాద్ రెడ్డి

**అమరావతి, జూన్ 23 (నిఘా న్యూస్):** ప్రమాద రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే నా లక్ష్యం అన్నారు ఏపీ రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి. నా 11 ఏళ్ల వయసులో రోడ్డు ప్రమాదంలో నా తండ్రిని కోల్పోయా.. ప్రమాదాల్లో కుటుంబ సభ్యుడిని కోల్పోతే ఆ కుటుంబం పడే బాధ ఏంటో నాకు తెలుసు. నాకు వచ్చిన దుఃఖం ఏ కుటుంబానికీ రాకూడదు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఏం చర్యలు తీసుకోవాలో కచ్చితంగా తీసుకుంటాం. మహిళల కళ్లల్లో ఆనందం చూసేందుకే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సదుపాయం కల్పించాలని నిర్ణయం. పొరుగు రాష్ట్రాల్లో అమలు జరుగుతున్న తీరు పై ముందుగా అధ్యయనం చేస్తాం. అక్కడి లోటు పాట్లు లేకుండా ఎవరికీ కష్టం రాకుండా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం. శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే అందరికీ క్రీడలు చాలా అవసరం. ప్రతి ఒక్కరికీ క్రీడలను చేరువ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. విద్యార్థులను క్రీడలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గత ఐదేళ్లలో ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు. యువతకు నైపుణ్యత కల్పించేలా మా శాఖ ద్వారా చర్యలు తీసుకుంటాం. నాకు అప్పగించిన బాధ్యతలకు మేలు చేసి మంచి పేరు తీసుకువస్తాం. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఏ రోడ్డుకూ పిడికెడు మట్టి వేసిన పాపాన పోలేదు. గ్రామీణ రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయి. రోడ్లు బాగుంటే ప్రమాదాలు జరగవు.. త్వరలోనే రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. గత ప్రభుత్వం ఆర్టీసీని సగం విలీనం చేసి సమస్యలు తీర్చలేదు. రాబోయే రోజుల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిగా విలీనం చేస్తాం. ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికులు మాకు రెండు కళ్లు. గత ఐదేళ్లలో అప్పటి ప్రభుత్వం ఒక్క కొత్త బస్సును కొనలేదు. ఉచిత బస్సు ప్రయాణంతో ప్రయాణం చేసే వారి సంఖ్య పెరుగుతుంది. ఆర్టీసీలో రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ప్రవేశపెడతాం. కాలుష్యం తగ్గించేందుకు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొస్తామని., గత లో ఐదేళ్లలో ఆర్టీసీ స్థలాలను కొందరు కాజేశారు. ఆ స్థలాలను వెనక్కి తీసుకుంటాం. అక్రమంగా కేటాయించిన ఆర్టీసీ ఆస్తులను రద్దు చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## ఒకే చోట గురుకుల విద్యాలయాలు

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లను నిర్మిస్తారు. అటుపై దశల వారీగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ క్యాంపస్‌లు నిర్మిస్తారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై ఆదివారం సాయంత్రం సీఎం నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌ల నిర్మాణానికి ఆర్కిటెక్చర్లు రూపొందించిన పలు నమూనాలను పరిశీలించారు. నాణ్యమైన విద్యా బోధనకు వీలుగా తరగతి గదులతో పాటు, విద్యార్థులకు అన్ని వసతులుండేలా అధునాతన భవనాలు నిర్మించాలని సూచించారు. అందుబాటులో ఉన్న స్థలాలకు అనుగుణంగా నమూనాలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఇంటర్నేషనల్ స్కూళ్లకు ధీటుగా ఈ భవనాలు నిర్మించాలని ఆదేశించారు. దాదాపు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలోని ప్రాంగణంలో ఈ సమీకృత గురుకులాల సముదాయం ఏర్పాటు చేస్తారు. ఒకే చోట ఈ భవనాలు నిర్మించి మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో విద్యార్థుల ప్రతిభా పాటవాలతో పాటు పోటీ తత్వం పెరుగుతుందని, కుల, మత వివక్ష తొలిగిపోతుందని ప్రభుత్వం సంకల్పించింది. గురుకులాల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ మరింత సమర్థంగా నిర్వహించే వీలుంటుందని భావిస్తోంది.

## మరో రెండు రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్ జూన్ 23 (నిఘా న్యూస్):** ఉపరితల ఆవర్తనం ప్రభావంతో హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. దీంతో ప్రధాన రహదారులు జలమయ మయ్యాయి. జూబ్లీహిల్స్ బంజారాహిల్స్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేట్ మియాపూర్ చందానగర్, శేరిలింగంపల్లి మాదాపూర్, గచ్చిబౌలి, మణికొండ, టోలిచౌకి ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది. ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో పలుచోట్ల ట్రాఫిక్ స్తంభించింది. రోడ్లపై నీళ్లు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. నీటిని క్లియర్ చేయడానికి జీహెచ్ఎంసీ, డిఆర్ఎఫ్ బృందాలు రంగంలో దిగాయి. ఇటు ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో వర్షం కారణంగా సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి కి ఆటంకం ఏర్పడింది. అదే విధంగా 90 వేల క్యూబిక్ మీటర్ల ఉపరితల మట్టి తొలగింపు పనులు నిలిచిపోయినట్టు సింగరేణి అధికారులు ప్రకటించారు. పెనుబల్లి, సత్తుపల్లి, కల్లూరు మండలాల్లో అధిక వర్షపాతం నమోదైంది.

సోమ, మంగళవారాల్లో కూడా తెలంగాణలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే ఛాన్స్ ఉందన్నారు.

# బీఆర్ఎస్‌కు ఊహించని షాక్..

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలో చేరి ఝలక్ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యే సంజయ్‌కు కండువా కప్పి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో.. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మరో షాక్ తగిలినట్టయింది.ఓవైపు పాలనలో స్పీడు పెంచిన సీఎం రేవంత్ రెడ్డి.. అటు టీపీసీసీ అధ్యక్షుడిగా ఆపరేషన్ ఆకర్ష్ ప్రక్రియలో కూడా అదే దూకుడు కనబరుస్తున్నారు. రెండు రోజుల గ్యాప్‌లోనే బీఆర్ఎస్ పార్టీలోకి కీలక నేతలు, సిట్టింగ్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని.. గులాబీ బాస్ కేసీఆర్‌కు బిగ్ షాక్ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో 39 ఎమ్మెల్యే సీట్లు గెలుచుకుని ప్రతిపక్షానికి పరిమితమైన బీఆర్ఎస్ పార్టీ.. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో కనీసం ఖాతా కూడా తెరవకుండా పీకల్లోతు కష్టాల్లో పడింది. ఇక ఇప్పుడు.. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలు కూడా వరుసగా కాంగ్రెస్ పార్టీలోకి క్యూ కడుతుండటంతో..



పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. ఇప్పటికే.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరగా.. ఇప్పుడు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కూడా హస్తం గూటికి చేరటంతో.. నలుగురు ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ కోల్పోయింది. ఇంకో 10 మంది ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు రెడీగా ఉన్నట్టు వార్తలు వస్తుండటం తో.. పార్టీ పరిస్థితి ప్రశ్నార్థంగా మారింది. బీఆర్ఎస్ఎ ల్పీ విలీనమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పావులు కదు పుతున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అందు లో భాగంగానే వరుసగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదంటూ బీఆర్ఎస్ నేతలు పదే పదే వ్యాఖ్యానించగా.. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా లేకుండా చేసి ఆ వ్యాఖ్యలకు చేతలతో కౌంటర్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారంటూ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివాస్ ను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత తదితరులు.

*-నల్లకుంట, జూన్ 23 (నిఘా న్యూస్):*

## వనపర్తిలో సింగిరెడ్డి సుడిగాలి పర్యటన

### పలు శుభ కార్యాలకు హాజరు





**వనపర్తి, జూన్ 23 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం వనపర్తి పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. ప్రముఖ డాక్టర్లు లివింగ్ స్టెన్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ రమేష్ బాబు లు గుండె చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి ఇండ్లకు వెళ్లి పరామర్శించారు. మీరు త్వరగా కోలుకోవాలని, మీ సేవలు సమాజానికి అవసరమని నిరంజన్ రెడ్డి అన్నారు. సాక్షి రిపోర్టర్ యాసిన్ మరణించిన తర్వాత ఆయన భార్య షాహనాజ్ బేగంకు నిరంజన్ రెడ్డి డబుల్ బెడ్రూం కేటాయించారు. వారి ఆహ్వానం మేరకు ఆ ఇంటిని నిరంజన్ రెడ్డి సందర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సర్దార్ ఖాన్, నిరంజన్ ఇండ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు ఫజల్ కుమార్తె బర్త్ డే వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, చిట్యాల రాము తోట శ్రీను తదితరులు ఉన్నారు.

## రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం





**దేవరుప్పుల, జూన్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రైతన్నలకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని రేవంత్ సర్కార్ ప్రకటించినందుకు పాలకుర్తి నియోజక వర్గం, దేవరుప్పుల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

## రైతు రుణమాఫీ నిర్ణయంపై హర్షం

### మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి



**కోదాడ, జూన్ 23 (నిఘా న్యూస్):** అనంతగిరి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని నిర్ణయించడంపై అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి హర్ష వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ప్రకటించిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందన్నారు 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు రైతులు తీసుకున్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేయాలని తీసుకున్న నిర్ణయం. అన్నదాతల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని గుర్రం వెంకటరెడ్డి మండిపడ్డారు. త్వరలో గ్రామాలలో రేషన్ కార్డులు అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రతి ఒక్కటి మంజూరు అవుతాయని తెలిపారు.



కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన గంగాపురం కిషన్ రెడ్డిని బర్కత్ పురలోని ఆయన నివాస గృహంలో కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన నగర మహిళా మోర్చా నాయకురాలు అనురాధ గుప్తా తదితరులు.

*బర్కత్ పుర జూన్ 23(నిఘా న్యూస్):*

# వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

### అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే శ్రీనివాస్





**వేములవాడ, జూన్ 23 (నిఘా న్యూస్):** వేములవాడ రాజన్న ఆలయం, పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, వేములవాడలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ ఈఓ, అధికారులతో కలిసి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ స్వామివారి ఆలయానికి వెళ్ళగా, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారిద్దరూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్, కలెక్టర్ కు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం విప్ మాట్లాడుతూ గతంలో సమీక్షించిన పనులను త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తులకు బ్రేక్ దర్శనం ఏర్పాట్లను మొదలుపెట్టాలని దీని కోసం త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతి పాత్రమైన కోడె మొక్కులో కీలకమైన గోవుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని విప్ ఆదేశించారు. వందలాది గోవులను సంరక్షచేలా ఆధునిక పద్ధతుల్లో షెడ్లు నిర్మించాలని ఆదేశించారు. అలాగే గోశాల మొత్తం ఫ్లోరింగ్ సీసీ చేయించాలని, గోవులకు దాన, పచ్చిగడ్డి పెట్టాలని సూచించారు. వేములవాడ గుడి చెరువు అభివృద్ధి పనులు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని విప్ ఆదేశించారు. ఆలయ చెరువు ఆవరణలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో పార్క్ లో కొనసాగుతున్న నిర్మాణాలను విప్, కలెక్టర్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్, ఇతర నిర్మాణ పనులను మ్యాప్ లు పరిశీలించి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించాలని సూచించారు. పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నటరాజ విగ్రహం ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు. రాజరాజేశ్వర స్వామి వారికి భక్తుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం నూతన వసతి గృహాల నిర్మించాలని ఆదేశించారు. గుడి చెరువులో 100 గదుల నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ సమీపంలో గదుల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించి అందుకు స్థల పరిశీలన చేశారు. పోచమ్మ ఆలయ నిర్మాణం పనుల్లో వేగం పెంచాలని సూచించారు. వేములవాడ రెండో బై పాస్ రోడ్డులో రూ.70 లక్షలతో 60 స్టాల్స్ నిర్మించనున్నామని విప్ తెలిపారు. కూరగాయల విక్రేతలుకు అనువుగా ఉండేలా ఈ పనులు చేపట్టనున్నామని వివరించారు. వేములవాడ పట్టణ ప్రజలతో పాటు రాజన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా వేములవాడ మూలవాగు బ్రిడ్జితో పాటు బ్రిడ్జి నుండి గుడి ముందర వరకు మొదటి ఫేజ్ లో రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని సూచించారు. రోడ్డు విస్తరణతో పాటు మూలవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ గుడి చెరువు, మూలవాగులో పట్టణంలోని మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని విప్ సూచించారు. చెక్కపల్లి క్రాస్ రోడ్, రెండో బైపాస్ రోడ్డులోని పార్క్ వద్ద మూలవాగులో కలుస్తున్న మురుగు నీటిని విప్, కలెక్టర్, అధికారులు పరిశీలించారు. పిల్ల కాలువల ద్వారా గుడి చెరువులో మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని, ఎస్ టీ పీ ప్లాంట్ నిర్మించి, నీటిని శుద్ధి చేసి వదలాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఈఓ రామకృష్ణ, ఆలయ ఈఈ రాజేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

### ఆంధ్రప్రదేశ్ బయోలాజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం శ్రీకాకుళం జిల్లా నూతన కార్యవర్గం



**శ్రీకాకుళం, జూన్ 23 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ బయలాజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం శ్రీకాకుళం జిల్లా సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు కవిటి కుమార్ అధ్యక్షతన జరిగింది.జీవ శాస్త్ర బోధన ప్రక్రియలు మరింతగా అభివృద్ధి చేసేందుకు, విద్యార్థులను శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండేలా తీర్చిదిద్దేందుకు,విద్యార్థులు బయలాజికల్ సైన్సెస్ లో సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండి,భవిష్యత్తులో నీట్ ఇతర కాంపిటేటివ్ ఎగ్జామినేషన్స్ లో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు సిలబస్ ఉండే విధంగా ప్రభుత్వానికి నివేదించేందుకు నిర్ణయించడం జరిగింది. ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తలతో సెమినార్లు వర్క్ షాప్ లు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఏపీ బీఎస్ టి ఎఫ్ శ్రీకాకుళం జిల్లా నూతన కార్యవర్గం సంఘం నూతన గౌరవ సలహాదారు ఎన్.కుమార్ స్వామి, సలహాదారు ఎస్.ఉమామహేశ్వరి, గౌరవ అధ్యక్షులు కవిటి కుమార్, అధ్యక్షులుగా పుట్టా ఉదయ్ కుమార్,ఉపాధ్యక్షులుగా గగన కుమారి,ప్రధాన కార్యదర్శిగా పూజారి గోవిందరావు, సంయుక్త కార్యదర్శిగా ఎం.కవిత, కోశాధికారి వి.త్రివిక్రమ్ లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రమోద్ కుమార్ పాడి,గొంటి గిరిధర్, అకడమిక్ కోఆర్డినేటర్గా జి.మోషే,టెక్నికల్ కోఆర్డినేటర్ డి.మురళి, లాజిస్టిక్ కోఆర్డినేటర్గా ఐ.రేవతిలను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి నల్ల కుమారస్వామి, ఏపీ బి ఎస్ టి ఎఫ్ రాష్ట్ర నాయకుడు ప్రమోద్ కుమార్ పాడి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమణ, ఏపీపీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏపీ బీఎస్ టిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కే.కుమార్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుట్టా ఉదయ్ కుమార్, పూజారి గోవింద రావులు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో,అన్ని స్కూల్ కాంప్లెక్స్ లోను కమిటీలను నిర్మాణం చేసి ఏపీ బిఎస్ టిఎఫ్ ను విస్తరింపచేయడానికి నిర్ణయించామని తెలిపారు.

# ఒలంపిక్ డే రన్ ను ప్రారంభించిన టీజీ వెంకటేష్




**కర్నూలు, జూన్ 23 (నిఘా న్యూస్):** ఒలంపిక్ డే సెలబ్రేషన్స్ ఆదివారం కర్నూలు కలెక్టరేట్ నుంచి కొండారెడ్డి బురుజు వరకు ఒలింపిక్ డే వేడుకలు ఘనంగా ముగిసాయి. ఆదివారం స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు టీ.జీ. వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్యారిస్ లో జరిగే ఒలంపిక్స్ విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. మనదేశంలో క్రీడలకు చాలా తక్కువ బడ్జెట్ కేటాయించి నిరుత్సాహపరిస్తుంది అని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి క్రీడాభివృద్ధి మన రాష్ట్రంలో కుంటుబడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్టేడియంలకు కేటాయించిన స్థలాలను స్టేడియం కే చెందాలని దానిని ఈ మధ్యకాలంలో వేరే పనులకు ఉపయోగించుకుంటున్నారని ఆయన తెలిపారు. ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ క్రీడాకారులకు ఎల్లవేళలా ప్రోత్సాహం అందిస్తానని ఆయన ప్రకటించారు. కర్నూలు క్రీడాకారులు ఆట పాటలతో సాగుతూ క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కలెక్టరేట్, రాజ విహార్, కిడ్స్ వరల్డ్ ,కోట్ల సర్కిల్ మీదుగా కొండారెడ్డి వరకు రన్ సాగడం పట్ల నగరంలో చూపరులను ఆకట్టుకుంది. క్రీడాంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు కప్పులు మెడల్స్ తో పాటు ప్రతిభా పత్రాలు అందజేసి అభినందించారు.అంతకు ముందు చిన్నటేకూరు, డి.డి.పాడు విద్యార్థులు చేసిన కార్యక్రమాలు పలువురిని అబ్బుర పరిచాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజ నేయులు, క్రీడా సంఘ ప్రతినిధులు సి హర్షవర్ధన్, దాసరి సుధీర్, గంగాధర్, జాఫర్ మున్నా, వేణుగోపాలు, షేక్ నబి సాహెబ్, నాగరత్నమయ్య, విజయ్ కుమార్, గుడిపల్లి సురేందర్, పరుశ రాముడు, నవీన్, వెంకటేష్, రాఘవేంద్ర, చిన్న సుంకన్న, ప్రసాద్, ప్రభాకర్, చంద్రమల్లి మధు, అశోక్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయుసి జాతీయ సన్నాహక సమావేశం



**శ్రీకాకుళం/విశాఖపట్నం, జూన్ 23 (నిఘా న్యూస్):** ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా విశాఖపట్నంలో జరిగిన సన్నాహక సమావేశంలో శ్రీకాకుళం జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారు.ఆదివారం విశాఖపట్నం డాబా గార్డెన్స్ విశాఖ జర్నలిస్టు ఫోరం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఏఐటీయుసి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ.ఓబులేసు పాల్గొన్నారు. కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేసిన ప్రభుత్వాలకు ఉద్యమాలు ద్వారా గద్ది దింపే శక్తి కార్మిక వర్గానికి ఉందని అన్నారు. కార్మిక, ఉద్యోగ, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని, మూడు రైతు నల్ల చట్టాలను శాశ్వతంగా రద్దు చేయాలని కోరారు.మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించాలని చూస్తే ఉద్యమాలు ద్వారా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా కార్మిక ఉద్యమాలు రూపొందించుటకు సెప్టెంబరు నెలలో జాతీయ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా నుండి ఏఐటీయుసి. జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పలరాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు టి.తిరుపతి రావు,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ సూర్యనారాయణ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చుక్క రాము, ముఖ్య సలహాదారు చిక్కాల గోవింద రావు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో హై కోర్టు జడ్జి సూరేపల్లి

### పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు



**వేములవాడ, జూన్ 23 (నిఘా న్యూస్):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని తెలంగాణ హైకోర్టు జస్టిస్ సూరేపల్లి నంద ఆదివారం దర్శించుకున్నారు. అంతకుముందు జడ్జి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు అనంతరం ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. జిల్లా జడ్జి ప్రేమలత, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి సుజన ఆర్డీఓ రాజేశ్వర్, డి.ఎస్.పి నాగేంద్ర చారి, ఆలయ ఈవో రామకృష్ణ, ఏఈఓ బీ శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన నేతలు



**వేములవాడ, జూన్ 23 (నిఘా న్యూస్):** వేములవాడ మున్సిపల్ పరిధిలోని లాలపల్లెలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన లాల ప్రమీల కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డితో పాటు పరామర్శించిన వారిలో రావనవేని లక్ష్మన్ గడ్డం భూమయ్య లాల శ్రీనివాస్ లాల వినయ్, మహేష్, విజయ్ యాదవ్ గోస్కుల వేణు సాయి కుమార్ తదితరులున్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో బలిదాన్ దివస్



**వేములవాడ, జూన్ 23 (నిఘా న్యూస్):** స్వాతంత్ర్య సమర యోధుడు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు స్వాతంత్ర్యానంతరం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం భారత్ ను రెండు భాగాలు చేస్తూ భారతదేశంలో భాగమైన కాశ్మీర్ ను రెండు భాగాలు చేస్తూ ఆర్టికల్ 370 ని అమలు చేయడాన్ని నిరసిస్తూ ఒకే దేశంలో రెండు నినాదాలు, రెండు విధానాలు, రెండు జెండాలు ఉండకూడదని కాశ్మీర్ కి వెళ్లి ఈ దేశం కోసం బలిదానమైన డాక్టర్ శ్యామ ప్రసాద్ బలిదాన్ దివాస్ సందర్భంగా వేములవాడ బిజెపి పార్టీ పట్టాన శాఖ పక్షాన స్థానిక పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, బిజెపి నాయకులు రాపెల్లి శ్రీధర్ నామాల శేఖర్, బిళ్ళ కృష్ణ, అన్నం నర్సయ్య, సగ్గు రాహుల్, కోరెపు నరేష్ ఖమ్మం పృథ్వి రాజ్,రమేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

### కురుమ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ కంకల ఏలెందర్




**ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కురుమ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ కంకల ఎలెందర్,ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. రామ్ షెఫర్డ్ లు డిమాండ్ చేశారు.ఆదివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కురుమల ప్రాత మరువలేనిది అని తెలిపారు.రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్నటువంటి కురుమలకు మంత్రివర్గ విస్తరణలో సముచిత స్థానం కల్పించాలన్నారు.నీతికి, నిజాయితీకి మారుపేరైన కురుమలు అంతే నిబద్ధతతో పనిచేస్తారన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిచిన బీర్ల ఐలన్నకు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే ప్రజలకు మేలు చేసిన వారవుతారని పేర్కొన్నారు. రాబోయే మంత్రివర్గ విస్తరణలో బీర్ల ఐలన్నకు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ విద్యార్థి సంఘం నాయకులు డా.బర్ల మహేందర్, కుమారస్వామి, మహేశ్, రమేశ్, నరేందర్, లింస్వామి, అంజి, గోపాల్ బిసి జాక్,ఓయూ జాక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవమ్మ మృతికి ఎమ్మెల్యే నివాళులు



**బంటుమిల్లి, జూన్ 23 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ వీర అభిమాని పంచాయతీ మాజీ ఉపసర్పంచ్, కీర్తిశేషులు బొల్లా చిన్న రాఘవులు సతీమణి బొల్లా వీర రాఘవమ్మ అనారోగ్య కారణంగా మృతి చెందారు. బంధువులు, శ్రేయోభిలాషులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు సందర్శనార్థం బంటుమిల్లిలో ఆమె స్వగృహం వద్ద భౌతికయాన్ని ఉంచారు. పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వీర రాఘవమ్మ భౌతికయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వీరితోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంగర మోహన్ రావు, ఇల్లూరి లీలా కృష్ణ ,బొర్రా కన్నబాబు, అంగర రంగనాథ్, కొమ్మలపాటి రవి, తెలుగుదేశం శ్రేణులు వీర రాఘవమ్మకి నివాళులర్పించారు

## రోడ్లపై చెత్త వేయకుండా అవగాహన




**నాచారం, జూన్ 23 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో రోడ్లపై చెత్త వెయ్యకుండా జిహెచ్ఎంసి సిబ్బందితో పలుచోట్ల 24 గంటలు చెత్త వెయ్యకుండా కావలి కాస్తున్నారు. రాఘవేంద్ర నగర్ వెస్లీ స్కూల్ దారి దగ్గర మరియు రామ్ రెడ్డి నగర్ నుండి బాబా నగర్ వీధిలో నాచారం సిడిఎస్ బిల్డింగ్ వద్ద స్థానికులు కొంతమంది అక్కడ చెత్త వేసి వెళుతున్నారని గమనించి రోడ్డుపై దుర్వాసనతో పాటు పాదచారులకు నడవాలంటే ఇబ్బందిగా మారింది. ఇదివరకే నాచారం డివిజన్ లో వి ఎస్ టి,స్నేహపురి కాలని హెచ్ఎంటి నగర్ లో ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా నాచారంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి ఇంట్లో నుండి చెత్త రోడ్డుపై వెయ్యకుండా రోజు వచ్చే చెత్త సేకరించే వాహనంలో వేసి నగరాన్ని శుభ్రంతో పాటు వారి కర్తవ్యాన్ని నిర్వహించాలని బాధ్యతగా తీసుకొని భవిష్యత్ తరానికి శుభ్రతపై అవగాహన కల్పించాలని స్థానికుడు మంత్రి రమేష్ అన్నారు. జిహెచ్ఎంసి అధికారులు ఈ కార్యక్రమం చేపట్టడం ప్రజలకు అవగాహన కల్పించడం మంచిదని అన్నారు.

## షాద్ నగర్ సిఐకి ఘన సన్మానం



**షాద్ నగర్, జూన్ 23 (నిఘా న్యూస్):** షాద్ నగర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ప్రతాప్ లింగంను స్థానిక కాంగ్రెస్ యువ నాయకులు ఘనంగా సన్మానించారు. పోలీసు శాఖ ప్రకటించిన ఉత్తమ సేవా పతకం త్వరలో అందుకోబోతున్న సిఐ ప్రతాప్ లింగంను ఆదివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాజీ ఎంపిటిసి తుపాకుల శేఖర్, ముబారక్ ఖాన్, రాయికల్ శ్రీనివాస్, లింగారెడ్డిగూడెం అశోక్ సీతారాం, బాబా, సయ్యద్ ఖదీర్, బుద్ద నరసింహ, సీఐ ప్రతాప్ లింగంను శాలువాతో ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించే అధికారి ప్రతాప్ లింగం అని వారు ఈ సందర్భంగా కొనియాడారు. ఉత్తమ సేవా పథకం త్వరలోనే అందుకోవడం తమకు చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

## పొదుపు సంఘం అధ్యక్షుడిగా సూర్య నారాయణ ఏకగ్రీవం

### ప్రధాన కార్యదర్శిగా కోట శ్యామ్ 9వ సారి ఎంపిక



**రాజేంద్రనగర్, జూన్ 23 (నిఘా న్యూస్):** సత్యసాయి పొదుపు సంఘం వార్షిక సభ అనంతరం పదవీకాలం ముగిసిన సభ్యులకు అడిట్ వెంకటేష్, సలహాదారుల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. అనంతరం పాలక వర్గ సభ్యులుగా ఎన్నికైన సభ్యులు నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడుగా 11వ సారి సూర్యనారాయణను మరో మారు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా 9వ సారి కోటశ్యామ్ కుమార్, ఉపాధ్యక్షులుగా మునగపాటి విష్ణును ఎన్నుకోగా,సహాయ కార్యదర్శిగా కర్నాటీ శ్రీనివాస్,కోశాధికారిగా కోట పవన్ కమార్ నియమితులయ్యారు. పాలక వర్గ సభ్యులుగా విడెం రమేష్, కైరంకొండ శంకర్,శిరందాసు నరేందర్,గంజి నరేష్, కంది అశోక్, బాత్కు విజయకుమార్,బూసం భాను చందర్,గంజి ధనంజయ్ కొనసాగుతారని ఎన్నికల అధికారి, అడిటర్ వెంకటేష్ వెల్లడించారు. సలహాదారులుగా గద్దె యాదగిరి,ఏర్వ సత్యనారాయణ గద్దె కృష్ణ,పగిడిమర్రి వాసు వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.

# చిలుకా నగర్ లో 70 కోట్లతో అభివృద్ధి పనులు

### ఇందిరా నగర్ లో రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**చిలుకానగర్, జూన్ 23 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లోనే ఇందిరానగర్ కాలనీలో రూ. 10 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శాసనసభ ఎలక్షన్ లో ఇచ్చిన ప్రతి మాటని నిలబెట్టుకుంటానని అందులోనే భాగమైన ఇందిరానగర్ కాలనీలోని సిసి రోడ్డుని ఆదివారం ప్రారంభించామని అన్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఇందిరానగర్ లో అన్ని వీధుల్లో పాత మంచినీటి పైప్ లైన్ తొలగించి కొత్త మంచినీటి పైపులైన్ వేసుకోవడం జరిగిందని, ఇంకా సివరేజ్ లైన్లు, సిసి రోడ్లు వేసుకోవాల్సిన వీధులు ఉన్నాయని తెలిపారు. చిల్కానగర్ డివిజన్ లో ఇప్పటివరకు సుమారు 70 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి పనులు చేపట్టడం జరిగిందని, ఇంకా చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయని దశలవారీగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో చిలుకా నగర్ డివిజన్ ని ఉప్పల్ నియోజకవర్గంలోనే నంబర్ వన్ డివిజన్ గా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఉద్యమ నాయకులు, మహిళ నాయకురాలు, ఇంద్రానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనవాసాల మధ్యకు వైన్స్ ను షిఫ్ట్ చేయవద్దు

### అంబర్ పేట్ రఘునాథ్ నగర్ వాసుల హెచ్చరిక



**అంబర్ పేట్, జూన్ 23 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ రఘునాథ్ నగర్ బస్తీని అనుకొని జనవాసాల మధ్య ఉన్న మడిగేలలోకి త్రిశూల్ వైన్స్ ను షిఫ్ట్ చేయడం పట్ల స్థానిక యంగ్ మెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, బస్తీ మహిళలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ వైన్స్ కారణంగా భవిష్యత్తులో తాము తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రఘునాథ్ నగర్ యంగ్ మెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు దేవరుప్పుల నరసింహ దేవరుప్పల వెంకటేష్, దేవరుప్పుల నాగేందర్, దోమకొండ మహేష్, దోమకొండ సత్యమ్మ, ఆర్ నర్సింగ్ రావు విజయ శంకరమ్మ, లక్ష్మి, లలిత,జి.రాజేశ్వరి,యాదమ్మ,శంకరమ్మ, మహేశ్వరి, చిలుకమ్మ, శ్రీలక్ష్మి, అరవింద్, బాలకృష్ణ, రవి చందర్,అశోక్, నరసింహలు మాట్లాడుతూ తమ గోడును వెల్లబోసుకున్నారు. గతంలో ఎక్సైజ్ శాఖ అనుమతితో అంబర్ పేట్ ఇరానీ హోటల్ పక్కన మడిగేలో త్రిశూల్ వైన్స్ యజమానులు షాపును ఏర్పాటు చేశారని వారు తెలిపారు. అయితే అక్కడ పార్కింగ్ సరిగా లేదని ఐదు నెలలు గడవక ముందే యజమానులు షిఫ్టింగ్ కోసం కాచిగూడ ఎక్సైజ్ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారని వారు తెలిపారు. అయితే ముందు వెనక ఆలోచించకుండా కాచిగూడ ఎక్సైజ్ పోలీసు అధికారులు తమ బస్తీ రఘునాథ్ నగర్ ను ఆనుకొని ఉన్న దేవరుప్పుల మహేష్, దేవరుప్పుల సంజీవ కు చెందిన మడిగేలలో త్రిశూల్ వైన్ షాపును ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించారని బస్తీ మహిళలు ఆరోపించారు. ప్రస్తుతం వైన్ షాప్ యజమాని తమ బస్తీని ఆనుకొని ఉన్న కొత్త మడిగేలలో షాపులను పెట్టెందుకు గాను పనులు ప్రారంభించి, తమ బస్తీ వైపు భారీ పర్మిట్ రూమును నిర్మించి ఓపెన్ గ్రిల్స్ ను ఏర్పాటు చేశాడని, టాయిలెట్స్ ను కూడా బస్తీ వైపే ఏర్పాటు చేశాడని వారు తెలిపారు. ఇక్కడ వైన్ షాపును ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో తాము శబ్ద కాలుష్యం, టాయిలెట్స్ దుర్గంధం, సిగరెట్ పొగలతో బాధపడాల్సి వస్తుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లల చదువులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని వారు తెలిపారు. తమ బస్తీ వాసుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా కాచిగూడ ఎక్సైజ్ అధికారులు వైన్ షాప్ యజమాన్యానికి కొమ్ముకాస్తూ ఏక పక్షంగా జనవాసాల మధ్య వైన్ షాప్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం వల్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైన్ షాప్ యజమాన్యం పై తాము అంబర్ పేట పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ వైన్ షాపును ఏర్పాటు చేయవద్దని, తమ మాట వినకుండా ఏర్పాటు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని మహిళలు హెచ్చరించారు.

# ఆటోలకు చెత్త ఇవ్వని వారి ఇంటి ముందు ధర్నా





**ఉప్పల్, జూన్ 23 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ ఉప్పల్ డివిజన్ ఏరియాలోని ఓల్డ్ భరత్ నగర్ కాలనీలో ఇంటి నెంబర్ 2-7-4 32 ఫ్యామిలీల వారికి ఇంటింటికి చెత్త సేకరణలో భాగంగా డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు గత నెల రోజుల నుండి ఇంటింటి సర్వే నిర్వహించి ఎవరైతే ఆ ఇంటి లో ఉన్న కిరాయి దారులు(32 ఫ్యామిలీలు) చెత్తను స్వచ్ఛ ఆటో వారికి ఇవ్వడం లేదని వారికి అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలను చేపట్టారు. అందులో భాగంగా ఇంటింటికి సర్వేగాంచి ప్రతి ఇంటికి వారు చెత్త స్వచ్ఛ వారికి ఇస్తున్నందుకు స్వచ్ఛ ఆటో వారికి వారి సేవలకు నెలవారి డబ్బులు చెల్లించాలని కార్డు సిస్టం ని ప్రవేశపెట్టారు. పలు జీవీపీల వద్ద ప్రజలు చెత్త వేయకుండా నూతన టెక్నాలజీ అనగా సీసీ కెమెరా విత్ మైక్ సిస్టంతో ఏర్పాటు చేసి ఆశించిన ఫలితాలను రాబడుతున్నారు. కానీ కొంతమంది భరత్ నగర్ బస్తీ లో ఇంటి యజమానులు బాధ్యతారహితంగా ఇప్పటికీ కూడా చెత్తను స్వచ్ఛ ఆటో వారికి వారి ఇంటి చెత్తను ఇవ్వకుండా ఆరు బయట ప్రదేశాల్లో పడేస్తున్నారు. దీంతో ఆదివారం ఉప్పల్ సర్కిల్ పారిశుద్ధ్య అధికారులు, సిబ్బంది ఒకే ఇంట్లో ఎక్కువమంది వారి ఇంట్లో వెలువడే చెత్తను స్వచ్ఛ ఆటో వారి ఇంటి ముందు ప్లకార్డులతో, స్లోగన్లతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డి. ఈ. చందన, శానిటరీ సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి, రామ్ కి సూపర్వైజర్లు నవీన, నరసింహ రెడ్డి, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం భరత్ నగర్ కాలనీ వివిధ వీధుల్లో చెత్తను ఆటో వారికి చెత్త ఇవ్వాలని, చెత్త ఆటో వారికి వారి సేవలకు నెలవారీ డబ్బులు తప్పనిసరిగా చెల్లించవలసిందిగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డి. ఈ. చందన మాట్లాడుతూ చెత్తను బయట పడేసిన వారికి రూ. 1000 జరిమాన విధిస్తామని హెచ్చరించారు. ప్రజలందరూ తమ ఇంటి చెత్తను స్వచ్ఛ ఆటో కి ఇచ్చి ఉప్పల్ సర్కిల్ సిబ్బందికి, ఆటో వారికి సహకరించవలసిందిగా కోరారు. ఉప్పల్ సర్కిల్ ను చెత్తరహిత సర్కిల్ గా తీర్చిదిద్దుటకు ప్రజల సహకారం ఎంతో అవసరమని కోరారు.

# శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది



### బిజెపి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు

**మధిర, జూన్ 23 (నిఘా న్యూస్):** దేశం కోసం శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగం మరువలేనిదని బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏలూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ,జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ దేశం కోసం ప్రాణాలర్పించారని గుర్తుచేశారు. అఖండ భారతదేశ స్ఫూర్తిని గుండె గుండెలోనూ రగిలించిన జాతీయవాది, నిరాండబరతకు నిదర్శనంగా నిలిచిన స్ఫూర్తిప్రదాత డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. భారత దేశంలో సంపూర్ణంగా విలీనమైన జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఉద్యమం ప్రారంభించారని కాశ్మీర్ కోసం ప్రాణాలనే త్యజించిన మహానీయుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు,జిల్లా అధికార ప్రతిని రామిశెట్టి నాగేశ్వరావు, ప్రజల పట్టణ మండల అధ్యక్షులు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, సోమేశ్వరరావు,నూతక్కి నరసింహారావు, పగడాల నాగేంద్రబాబు, కుక్కల రాము,దోర్నాల రవీంద్ర, పగిడిపల్లి కాశీరావు,కత్తి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం కార్యాలయం ప్రారంభం



**గోల్నాక, జూన్ 23 (నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హామీ ఇచ్చారు. శివంరోడ్డులోని న్యూ ఆజాం కాంప్లెక్స్ లో సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివకుమార్, కోశాధికారి బి.అశోక్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గం పద్మశాలి సంఘం కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పద్మశాలి సంఘం చాలా పటిష్టంగా ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలవడానికి సంఘం ప్రతినిధులు కృషి చేశారని చెప్పారు. తనకు మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. సంఘానికి సొంత స్థలం సంపాదించుకుంటే దాని భవన నిర్మాణానికి తనవంతు సహకారం అందజేస్తానని పేరొన్నారు.

## సోం మల్లయ్యను పరామర్శించిన నేతలు



**దేవరుప్పుల, జూన్ 23 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం, కోలుకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకుడు కోతి సోంమల్లయ్య కాలుకు శస్త్ర చికిత్స చేయగా ఈ విషయం తెలుసుకుని నేడు కోలుకొండ గ్రామంలో ఆయనను పరామర్శించి,ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న జనగామ జిల్లా బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు గనుపాక ఏల్లేష్,కొడకండ్ల ఏఎంసి డైరెక్టర్ యాకస్వామి,మండల నాయకులు ఎండి కాషీం, మాచర్ల బాబు, రామ్మూర్తి, నలుగురి పరుశరాములు,చింత నరేష్,చీకట్ల కుమార్, భాష్యంపెల్లి రాజు,శ్రావణ్,అశోక్,తదితరులున్నారు.

## స్ట్రీట్ వెండర్స్‌కు విద్యుత్ మీటర్లు మంజూరు

### మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు



**మల్లాపూర్, జూన్ 23 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలో రహదారు పై వ్యాపారం చేసే స్ట్రీట్ వెండర్స్ కు మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు విద్యుత్ మీటర్లు మంజూరు చేయించి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ విద్యుత్ కనెక్షన్లు లేక స్ట్రీట్ వెండర్స్ చాలాకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధి వ్యాపారులు మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు దృష్టికి తీసుకు రావడంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు తో సంప్రదించి వారికి విద్యుత్ మీటర్లు మంజూరయ్యేలా కృషి చేశారు. విద్యుత్ మీటర్లు మాజీ కౌన్సిలర్ ఆంజనేయులుకు స్ట్రీట్ వెండర్స్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్వీట్ వెండర్స్ కు విద్యుత్ మీటర్లు మంజూరు చేసిన విద్యుత్ శాఖ అధికారులకు ఆంజనేయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యుత్ షాక్ తో గేదే మృతి



**అడ్డగూడూరు, జూన్ 23 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన పిల్లి వెంకన్న పడిగెదె వెల్దేవి ముత్యాలమ్మ గుడి దగ్గర సాయంత్రం విద్యుత్ షాక్ కు గురై మరణించడం జరిగింది. దాదాపు గేదె 50 వేల విలువ చేస్తుందని రైతు పిల్లి వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



గండిపేట మండలం కోకా పేట్ గ్రామంలోని బొడ్రాయి దేవత మొదటి వార్షికోత్సవ ఉత్సవాలను స్థానికులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ విజయ్ బాబు, కౌన్సిల్లర్ దుర్గేష్ యాదవ్, నర్సింగి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్,గ్రామ పెద్దలు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

*-గండిపేట, జూన్ 23 (నిఘా న్యూస్):*

సంక్షోభంలో బిఆర్ఎస్ పార్టీ..

# కెసిఆర్ ఫోన్ చేసినా లిఫ్ట్ చేయని నేతలు

## బిఆర్ఎస్ నేతలకు ఐటి ఫివర్

**సంగారెడ్డి, జూన్ 23 (నిఘా న్యూస్):** ప్రజలు కల్పించిన అధికారం అడ్డం పెట్టు కొని అడ్డం పెట్టుకొని అడ్డ అడ్డదిడ్డ%శీ%గా సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకొని అక్రమంగా ఆస్తులు సంపాదించిన కొన్న రాజకీయ పార్టీల నేతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు అధికారులు.ఐటి పేరు వింటేనే వణుకు పుట్టు కొస్తుంది అక్రమంగా ఆస్తులు సంపాదించిన నేతల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బి అర్ ఎస్ పార్టీ నేతలకు ఐటి ఫి వర్ పట్టు కోవడం విశేషం.అధికారంను అడ్డం పెట్టుకొని అందినంత దోచేశారనే వాదనను బలంగా ఉంది. రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా ఆరోపణలు చేస్తూనే ఉన్నాయి. పక్క ఆధారాలు చూపడంతో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మేలు మంత్రుల పై ఐటి అధికారులు ఫోకస్ పెట్టారు. ఇటీవల పటాన్ చెరుఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఐటి సోదాలు సోదలు చేసిన విషయం విదితమే. ఇందులో ఐటి రైడ్ పై రాష్ట మాజీ వైద్య శాఖ మంత్రి హరీష్ స్పందిస్తూ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అతని సోదరుడు మధు సుధన్ రెడ్డి ఇండ్లల్లో చేయుటను ఖండించారు. కేంద్ర రాష్ట ప్రభుత్వాలు బి అర్ ఎస్ ఎమ్మెల్యే పై అనైతిక దాడులు జరుపుతున్నారని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను భయపెట్టి పార్టీలోకి రావాలని కుట్రలు చేస్తున్నారని మీడియా పాయింట్ లో తెలిపారు. మాట్లాడుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. అతను అక్రమ మైనింగ్ కేసు వాస్తవాలు సత్య దూరంగా ఉన్నవని పేర్కొన్నారు. ఇక్కడే మాజీ మంత్రి హరీష్ రావ్ మాట్లల్లో పసలేదని తేల్చి పడేశారు ఐటి అధికారులు.మరుసటి రోజు ఐటి శాఖ అధికారులు ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు.ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి 300 కోట్లకు పైగా అక్రమ మైనింగ్ చేశారని,39 కోట్లు రూపాయలు ప్రభుత్వ ట్యాక్స్ ఎగవేశారని పేర్కొన్నారు.అక్రమంగా సంపాదించిన డబ్బును రియలేస్టేట్ వైపు డబ్బులు మలించారని తెలిపారు. ఇంకా బ్యా%శీ%క్ లాకరు తీయలేదని చెప్పు కొచ్చారు. దీంతో పార్టీ నేతల్లో గుబులు మొదలు పూటిందని చెప్పుకోక తప్పదు. తమను తాము రక్షించు కోవడానికే పార్టీలు మారుతున్నారని వాదన వినిపిస్తోంది.పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు కేసీఆర్ కు నమ్మిన బంటు ఎమ్మే ల్యే మాజీ సభపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మరో వేపు కేసీఆర్ కూతురు డిల్లి లిక్కర్ స్కాంలో తీహార్ జైల్లో మగ్గుతుంది. నేడు గంగుల కమలాకర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం తీసుకొనున్నారని వార్తలు వస్తున్నాయి. మరో వైపు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై పోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఉచ్చు బిగిస్తోందనే అభిప్రయాలు అధికంగా ఉన్నాయి. బిఆర్ఎస్ పార్టీలో ట్రాబుల్ షూటర్ అనే పేరు తెచ్చుకున్న మాజీ మంత్రి హరీష్ రావ్ కాళేశ్వరం నీటి ప్రాజెక్టుల విషయంలో భారీ అవినీతి అక్రమాల పాల్పడ్డని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావ్ పై ఈడి నజర్ పెట్టిందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది బిఆర్ఎస్ పార్టీ ని విడుటకు సిద్దంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఫార్ములాను అమలు చేస్తున్నామని కాంగ్రెస్ నేతలు తెలుపు తున్నారు.రోజుకో ఏమ్మెల్యే బి అర్ ఎస్ పార్టీని వీడుతుండడంతో బిఆర్ఎస్ అధిష్ఠానం ఏమి చేయలేక సతమతం బిఆర్ఎస్ అంటే ప్రజల్లో చులకన భావం కలుగక ముందే తమ స్థానాలు పదిలం చేసుకొనే పనిలో నేతలు ఉండటంతో అందరిలో ఆసక్తి పెరిగింది.అందరు ఐటి ఫివర్ లో ఉన్నారని చెప్పు కొక తప్పటం లేదు. బిఆర్ఎస్ పార్టీ నేతలు ఐటి రైడ్ ఎప్పుడు వస్తుందో ఒకరి గూర్చి ఒకరు తెలుసుకొనే పనిలో ఉన్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మరో వైపు ఆగష్టు 15 న రెండు లక్షలు రుణమాఫీ చేసి తీరుతామని రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావ్ రాజీనామా లేఖ సిద్దంగా ఉంచు కోవాలని సవాల్ విసురుతున్నారు.2 లక్షలు రుణమాఫీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఎన్నికల ప్రచార సభల్లో మాజీ మంత్రి హరీష్ రావ్ తెలిపారు. ఇలా ఒకరు ఒకరు పార్టీ నీ విడుతుండటంతో పార్టీ హై కమాండ్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రంగంలో లోకి దిగి పార్టీ విడుతున్న ఎమ్మెల్యేలకు ఫోన్లు చేసిన వారు ఫోన్లు లిఫ్టు చేయక పోవడం విశేషం. నాడు కేసీఆర్ ఇతర పార్టీలను అణచివేసే ప్రయత్నం చేశారని అందుకు విరుగుడు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుపు తున్నారు. మొత్తం మీద బిఆర్ ఎస్ పార్టీ నేతల్లో ఐటి గుబులు మొదలైయి%శీ%దని చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో విలీనం తప్పదన్న సందేహాలు వ్యక్త మవుతున్నాయి.



మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ కె నాగరాజు ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, డాక్టర్ వెంకటేశ్వర్లు, మోహన్, సురేష్, ప్రకాష్, తదితరులు.
*–బాలాపూర్, జూన్ 23 (నిఘా న్యూస్):*

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ



**విశాఖపట్నం, జూన్ 23 (నిఘా న్యూస్):** దేశంలో డ్రగ్ చట్టం అమలు సంబంధిత సమస్యలకు భారత్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. ఈ ఏడాది జూన్ 12 నుంచి 26 వరకు భారత పక్వాడ అభియాన్ నిర్వహిస్తోంది. మాదకద్రవ్యాల దుర్వినియోగం దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఆర్కే బీచ్ నుంచి వైఎంసిఏ బీచ్ రోడ్డు వరకు 300 మంది ఎన్ సి సి క్యాడేట్లతో ర్యాలీ నిర్వహించారు.

## కనకాపూర్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**లోకేశ్వరం, జూన్ 23 (నిఘా న్యూస్):** మండలంలోని కనకాపూర్ అబ్దుల్లా పూర్ గ్రామంలో 2005–2006 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళ నం కార్యక్రమాన్ని జరుపుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు 18 సంవత్సరాల తరువాత ఒకచోట కలుసుకోవడం ఎంతో సంతో షంగా ఉందని వారు తెలిపారు.ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందా నికి అవధులు లేకుండా పోయాయి. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు కిష్టారెడ్డి, కాశిరామ్, సూర్యకాంత్ లను పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువా తో సన్మానించారు. దీంతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ కలిసి సహా పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆయుబ్, ముత్యం, భీమ్ రావు, గుజ్జు మీరా సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### తిరుపతి మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్



**తిరుపతి, జూన్ 23 (నిఘా న్యూస్):** ఈ నెల 24 న సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం లో మీకోసం– ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇకపై ప్రతి సోమవారం సదరు మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడుతుందని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.బి.ఉమాదేవి



**హైదరాబాద్, జూన్ 23 (నిఘా న్యూస్):** ప్రసవం నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, సాధారణ ప్రసవాలు చేయడానికే అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ బి. ఉమాదేవి స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీలకు ముందస్తుగా అవసరముగు వైద్య పరీక్షలు నిర్వహించి, ప్రసవ సమయంలో సాధారణ ప్రసవాలు చేయడానికే కృషి చేస్తున్నామని వెల్లడించారు. సూరజ్ బాన్ భగవతి బాయి ప్రభుత్వ మెటర్నరీటి, చిల్డ్రన్ హాస్పిటల్ శాలిబండలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ బి. ఉమాదేవి ఆధ్వర్యంలో ఆసుపత్రికి వచ్చిన మహిళలకు, గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు 24 గంటలు వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. గర్భిణీ స్త్రీలకు నైపుణ్యతతో సాధారణ ప్రసవం చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే (ఓ.టి) శస్త్ర చికిత్స విభాగంలో శస్త్ర చికిత్సతో ప్రసవాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అతి సమస్యాత్మకమైన ప్రసవ నిమిత్తం అతి కొంతమంది గర్భిణీ స్త్రీలకు మోడ్రన్ ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రి పెట్లబుర్జు కు తరలించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సమయాను సారంగా సమతుల్యంగా తీసుకోవాలని హితబోధ చేశారు. డాక్టర్లను నెలనెలా సంప్రదించి డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకుని, వారు సూచించిన ఐరన్, క్యాల్షియం మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అధిక బరువు వస్తువులను ఎత్తకూడదని పేర్కొన్నారు. సమయానుసారంగా నిద్ర, తగిన విశ్రాంతి తప్పనిసరి తీసుకోవాలని గుర్తు చేశారు. ఆరోగ్య జాగ్రత్తలలో భాగంగా ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ సాధారణ ప్రసవానికి సిద్ధమై ఆసుపత్రికి రావాలని గర్భిణీ స్త్రీలకు మనోధైర్యం కల్పించారు. పైన సూచించిన ఆరోగ్య సూత్రాలు పాటించక పోతే కష్టతరం కాన్పుకు గురి అయ్యే అవకాశం ఉందని సూచించారు. తల్లి శిశువు ఆరోగ్యమే తమ లక్ష్యమని స్పష్టంగా వివరించారు. చిన్నారుల వైద్యనిపుణులు డాక్టర్ ఎం. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నవజాత శిశువులకు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. చిన్నారుల ఆరోగ్యం విషయంలో చిన్నారుల తల్లిదండ్రులు సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు.

# పొదుపుతోనే ప్రతి కుటుంబం సుఖమయం

### సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం



**రాజేంద్రనగర్, జూన్ 23 (నిఘా న్యూస్):** పొదుపుతోనే ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధ్యమని సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ అధ్యక్షుడు పగిడిమర్రి సూర్య నారాయణ అన్నారు. పొదుపు సంఘం నిర్వహణలో పాలక వర్గ సభ్యులు సమిష్టిగా సంఘాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం మైలార్దేవపల్లి డివిజన్ లోని మార్కండేయ నగర్ లో గల సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం 24వ వార్షిక సర్వసభ్య సమావేశం సంఘం ఆవరణలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో 20 మంది సభ్యులతో కలసి ఏర్పాటు చేసిన తమ సంఘం ప్రస్తుతం 626 మంది సభ్యులు కలిగి నాలుగు కోట్ల 44 లక్షల టర్నో వర్ తో కొనసాగుతుందన్నారు. 2023 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి మార్చి 31వ తేదీ వరకు సంఘం లావా దేవిలు, ఆస్తులు అప్పులు,పసూళ్ళ చెల్లింపులకు సంబంధించిన బాధ్యతలకు సంబంధించిన వార్షిక నివేదిక చదివి సభ్యులకు వివరించారు.సభ్యులు ప్రతి నెల పొదుపు చేయడం ఎంత ముఖ్యమో వారు పొందే అప్పుల కిస్తులు వడ్డీతో చెల్లించడం అంతకంటే ముఖ్యమని గుర్తు చేశారు. సభ్యులు తమ కుటుంబ, ఆర్థిక అవసరాలకు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు చేయకుండా నూతనంగా అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పులు కోరే సభ్యుల ఆర్థిక అవసరాలను గుర్తించి సంఘం నిబంధనల ప్రకారం అప్పుల మంజూరీలో ఇతోధికంగా సేవలందిస్తున్నట్లు తెలిపారు. తమ సంఘం ఆధ్వర్యంలో కళ్యాణ మండపం నిర్మించాలని మహా సభ తీర్మాణం చేసిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు గద్దె యాదగిరి, ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి వాసు, ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, సహాయ కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, కోశాధికారి కోటపవన్ కుమార్, పాలకవర్గ సభ్యులు విడెం రమేష్, కైరంకొండ శంకర్, శిరాందాసు నరేందర్, గంజి నరేష్, బాత్కు విజయ్ కుమార్, బూనం భాను చందర్, గంజి ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 15 ఎకరాలు ఉన్న వారికి రైతు భరోసా ఇవ్వాలి



### మేడ్చల్ జిల్లా కార్యదర్శి సామ వెంకటరెడ్డి

**బోడుప్పల్, జూన్ 23 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దేవేందర్ నగర్ లో రైతు సంఘం మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు రైతు సంఘం మండల అధ్యక్షుడు ఉప్పల కొమరయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి సామ వెంకటరెడ్డి, అధ్యక్షులు నిమ్మల నరసింహ, గౌరవ అధ్యక్షులు సిఎస్.దశరథ, సహాయ కార్యదర్శులు డి జంగయ్య, సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి వీరు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, రైతు భరోసా 15 ఎకరాల ఉన్న రైతులందరికీ ఇవ్వాలని, కౌలు రైతులను గుర్తించి వారికి కూడా రైతు భరోసా ఇవ్వాలని మరియు కౌలు రైతులను గుర్తించి వ్యవసాయం చేస్తున్నాడా లేదా అని నిర్ధారించాలని గుర్తించిన కౌలు రైతులకు (ఎల్.ఈ.సి) కార్డులు ఇవ్వాలని రైతు భరోసా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని 2011 చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాస్థాయిలో కౌలు రైతుల సంఘం నాయకులను కలుపుకొని కౌలు రైతుల గ్రూప్ మీటింగ్ ను ఏర్పాటు చేసి వారి అనుభవాలను తీసుకొని సమీక్షలు నిర్వహించాలని కోరడం జరిగింది. రెండు లక్షల రుణమాఫీ చేసి, కొత్త బ్యాంకు రుణాలు రైతులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, బి కే ఎం యు మండల కార్యదర్శి భూతం ఐలయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి మాచర్ల కనకయ్య, ఇస్తారి సోమరాజు, మేరీ, రమా, రమేష్, కవిత, కల్పన, వనజ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు సంఘం మండల కమిటీ మండల అధ్యక్షుడు ఉప్పల కొమురయ్య మండల కార్యదర్శి మాచర్ల కనకయ్య, సహాయ కార్యదర్శిగా మేరీ కోశాధికారిగా రమ కౌన్సిల్ సభ్యులుగా శోభ, కల్పన, వనజ, నాగమ్మ, కవితలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రుణమాఫీ పై కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు



**మధిర, జూన్ 23 (నిఘా న్యూస్):** ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేయాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆ శ్రేణులు ఆదివారం టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి యనుమల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ క్యాబినెట్ లో రుణమాఫీపై నిర్ణయం తీసుకోవడం సంతోషకర మన్నారు. 2022 మే 6న రైతు డిక్లరేషన్ సభలో ఆనాడు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రుణమాఫీ చేస్తామని చెప్పినట్టుగా సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో మంత్రివర్గం దీనికి ఆమోదం తెలిపిందన్నారు. గత ప్రభుత్వం 28 వేల కోట్లు రెండు దఫాలో చేస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి 31 వేల కోట్లు మాఫీ చెయ్యడం చారిత్రాత్మకమైన విషయం అన్నారు. రుణమాఫీతో అప్పుల్లో కూరుకున్న రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని,ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ,రంగా హనుమంతరావు,కౌన్సిలర్ మల్లాది వాసు,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

### కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి




**పలమనేరు, జూన్ 23 (నిఘా న్యూస్):** పలమనేరు పట్టణంలోని లయన్స్ సేవా కేంద్రంలో ఆదివారం జరిగిన ఉచిత కంటి శిబిరానికి మంచి స్పందన లభించింది. పలమనేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్తూరు మాజీ ఎంపీ కీ.శే.ఎన్ రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవే పరమావధిగా లయన్స్ క్లబ్ పనిచేస్తుండడం సంతోషించదగ్గ విషయం అన్నారు. పేదలకు సేవ చేయడంలో కలిగే ఆత్మ సంతృప్తి ఆ అనుభూతి చెప్పలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పలమనేరులో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయించాలని లయన్స్ సభ్యులు కోరగా తన వంతు సహకారం అందిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు పలమనేరు పట్టణ మరియు గంగవరం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వీరభద్ర స్వామి వార్షికోత్సవం



**బండ్లగూడ జాగీరు, జూన్ 23 (నిఘా న్యూస్):** సర్కిల్ పరిధిలోని బుద్వేల్ ప్రధాన రహదారిపై వెలిసిన శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ రెండో వార్షికోత్సవాన్ని ఆదివారం ఎంతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారు ఝాముున స్వామివారి అభిషేకంతో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. స్థానిక ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు వార్షికోత్సవ మహా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.పూజా కార్యక్రమం అనంతరం గ్రామ పెద్దలు దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రాంతాలకు చెందిన వందలాది మంది పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.బండ్ల గూడ జాగీరు ప్రాంతానికి చెందిన జై భవాని భజన మండలి శివరాం బృందం ఆలపించిన భక్తి గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. భజన బృందంతో పాటు స్థానిక ప్రాంతాలకు చెందిన మహిళ భక్తులు భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండో వార్షికోత్సవం సందర్భంగా దేవాలయాన్ని చూడ ముచ్చటగా రంగు రంగు పూలతో అలంకరించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా దేవాలయ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేపట్టారు.



భారతీయ జనతా పార్టీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బిజెపి నేతలు, రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దుద్దాల లక్ష్మి నారాయణ, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ మల్లేష్ యాదవ్, సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మెండే నాగేష్, కౌకుంట్ల ప్రభాకర్, ఆలూరి జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

*-నార్సింగి, జూన్ 23 (నిఘా న్యూస్):*

## అనాథ పిల్లల మధ్య కోరని జన్మదిన వేడుకలు



**రాజేంద్రనగర్, జూన్ 23 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్పూర్ అనాథ ఆశ్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్ కుమారుడు కోరని ఉదయ్ కిరణ్ (టోనీ)పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కోరని ఉదయ్ కిరణ్ అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలందరికి మిఠాయిలు పండ్లు పంపిణీ చేసారు. అనంతరం చిన్నారులతో కలిసి భోజనం చేశారు. చిన్నారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కోరని దయానంద్ మాట్లాడుతూ.. అనాథ విద్యార్థుల సమక్షంలో నా కుమారుడి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనాథ పిల్లల అవసరాలు తీర్చేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.ఈ ఆశ్రమానికి భవిష్యత్తులోనూ తన వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కు అందజేత



**వలిగొండ, జూన్ 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని నాగారం గ్రామానికి చెందిన ఆలకుంట్ల గణేష్ కూతురు వినీషా ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముందస్తుగా ప్రభుత్వం నుండి మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కును భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన నివాసంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తీగల కిష్టయ్య,బెలిదెనాగేశ్వర్, గొళ్ల యాదయ్య, జిట్ట సత్తయ్య, బర్ల నర్సింహా,బర్ల జగదీశ్వర్,జిట్ట స్వామి,ఏగ్గె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**వలిగొండ, జూన్ 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ఏక్ దేశ్ మే దో నిశాన్, దో ప్రధాన్, దో విధాన్ నహీ చలేగా" అంటూ సమైక్య భారతం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన భరతమాత ముద్దుబిడ్డ,జనసంఘ్ వ్యవస్థాపకులు శ్రీ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు భచ్చు శ్రీనివాస్,బీజేపీ మండల కార్యదర్శి మందుల నాగరాజు, పిట్టల రాజు, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు మందాడి రంజిత్ రెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు అమనగంటి శివ,కీర్తి వెంకటేశం, రెగూ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్



**రామంతాపూర్, జూన్ 23 (నిఘా న్యూస్):** జాతీయ సమైక్యత కోసం పట్టుదలతో పనిచేసి, దేశంలో బలమైన రాజకీయ ప్రత్యామ్నాయ మార్గం చూపించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆదివారం రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి పూలమాలతో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, సెన్సార్ బోర్డు మెంబర్ ముత్తినేని జగదీష్, సంకురీ కుమారస్వామి, వేముల తిరుపతయ్య, పలుగుల అంజయ్య, ఇళ్ళిటం నరసింహారెడ్డి, రావుల బీరప్ప, అల్లాడి నిరంజన్ గౌడ్, బొడ్డుపల్లి ఆనంద్, తుమ్మనపల్లి ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటాను

### చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, జూన్ 23 (నిఘా న్యూస్):** ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి అధికారంతో తొలి అడుగు వేసిన పులివర్తి నానికి రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కూటమి శ్రేణులు భారీగా తరలివచ్చారు. అడుగడుగునా గజ మాలలతో సత్కరించి మంగళహారతులు పట్టారు. చంద్రగిరి నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి 1994లో ఒక్కసారి మాత్రమే తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. అటువంటిది 30 సంవత్సరాల తర్వాత మొదటి సారిగా ప్రజలు పెద్ద ఎత్తున కూటమికి ఓట్ల వర్షం కురిపించి చరిత్ర గుర్తుండిపోయేలా తీర్పునిచ్చారు. 43,842 మెజార్టీతో కూటమి అభ్యర్థిగా పులివర్తి నాని ఘన విజయం సాధించారు. చంద్రగిరి చరిత్రలో ఇదే అత్యధిక మెజార్టీ కావడం విశేషం.2018లో చంద్రగరికి వచ్చిన పులివర్తి నాని టీడీపీని అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ఒకసారి, దొంగ ఓట్లు ఏరివేతకు మరోసారి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు.కుటుంబంతో సహా రొడ్డుపుకి వచ్చి ప్రజలకు అండగా నిలిచారు. పలు సమస్యలపై పోరాడారు. ప్రతీసారి ఆయన దీక్షను అడ్డుకున్నారు. విసుగు చెందిన ఆయన పెట్రోల్ పైన పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అయినా వైసీపీ ప్రభుత్వం స్పందించలేదు. గత ఆరేళ్లలో ప్రతిపక్ష



నాయకుడిగా కార్యకర్తలు, నాయకులకు స్థానికంగా అందుబాటులో ఉంటూ వారికి భరోసా ఇచ్చారు.ప్రతిపక్ష నాయకుడిగా అధికారి పార్టీ అవినీతి ఎప్పటికప్పుడు ఎండగడుతూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేశారు. పార్టీ టిక్కెట్ ప్రకటించక ముందే మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ,వంటి కార్యక్రమాలతో పాదయాత్ర చేశారు. పార్టీ అధిష్ఠానం ప్రవేశ పెట్టిన ప్రతి కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వర్తించి ప్రజలతో మమేకమయ్యారు. వైకాపా నాయకులు తెదేపా కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేసిన సమయంలో పులివర్తి నాని వారికి అండగా నిలిచారు. కూటమి అభ్యర్థిగా టికెట్ ప్రకటించగానే ఓట్లు చీలకుండా జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలను కూడగట్టి వారికి అండగా నిలుస్తానని భరోసా కల్పించి కలిసికట్టుగా పని చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఓటమి భయంతో పట్టపగలు స్ట్రాంగ్ రూమ్ దగ్గరే పులివర్తి నానిని హత్య చేయడానికి ప్రయత్నించారు. తృటిలో ప్రాణాపాయం నుంచి పులివర్తి నాని తప్పించు కున్నారు. ఆధారాలతో ఫిర్యాదు చేసిన అసలు నేరస్తులను వదిలేసి అమాయకులను అరెస్ట్ చేశారు. ఫలితాలు వచ్చాయి. భారీ మెజారిటీతో చంద్రగిరి కోటపై ఎట్టకేలకు పసుపు జెండా ఎగురవేశారు పులివర్తి నాని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. అసెంబ్లీలో పులివర్తి నాని కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం సాయంత్రం తిరిగి రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్నారు. ఆయన రాకతో చంద్రగిరి అభివృద్ధి మలి దశ మలుపు తిరుగనుంది. పులివర్తి నానికి భారీ గజమాలలతో కూటమి నాయకులు, కార్యకర్తలు ఆహ్వానం పలికారు. భారీ ర్యాలీగా బయలుదేరి రఘునాథ్ రిసార్ట్స్ లోని ఇంటి వద్దకు ఆయన చేరుకున్నారు. కనీవినీ ఎరుగని రీతిలో భారీ మెజారిటీతో గెలిపించారు. ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని పులివర్తి నాని తెలిపారు.

## చనిపోతుందనుకున్న గేదేను కాపాడిన ప్రభుత్వ డాక్టర్

### పశు వైద్యురాలు పద్మని అభినందించిన ఎంపీపీ ఏనుగు

**ఘట్ కేసర్, జూన్ 23 (నిఘా న్యూస్):** అర్ధరాత్రి పురిటి నొప్పులతో ప్రభుత్వ దవాఖానకు వచ్చే మహిళ పట్ల డ్యూటిలో ఉన్న డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో పాటు పెద్దాసుపత్రికి వెళ్లాలని ఉచిత సలహాలు ఇచ్చి పంపించే ఈ రోజులలో అర్ధరాత్రి పట్నం నుండి పల్లెకు చేరుకుని గేదే కడుపులో చనిపోయిన బిడ్డను తీసి ప్రాణాలు కాపాడి పేద కుటుంబాన్ని ఆదుకున్న ప్రభుత్వ పశువైద్యురాలు తన మానవత్వాన్ని చాటుకుని ప్రశంసలు అందుకుంది. ఘట్ కేసర్ మండలం అవుషాపూర్ గ్రామానికి చెందిన పేద రైతు బాలకృష్ణ కు చెందిన గేదే పురిటి నొప్పులతో తల్లడిల్లుతుంది. అప్పుడు రాత్రి 10.30 గంటల సమయం అవుతుంది. గేదే కనలేక పడుతున్న బాధను చూడలేక స్థానికంగా ఉండే ఎంపీపీ సుదర్శన్ రెడ్డి సూచనలతో మండల పశు వైద్యురాలు పద్మని కి ఫోను ద్వారా సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న వెంటనే నగరం నుండి అవుషాపూర్ గ్రామానికి చేరుకున్న డాక్టర్ పద్మిని గేదే కడుపులో ఉన్న బిడ్డ చనిపోయిందని నిర్ధారణకు వచ్చి జిల్లా అధికారి శంబులింగంకు సమాచారం యివ్వటంతో అదే రాత్రి ఆయన కూడ అక్కడి చేరుకున్నారు. గంటన్నర పాటు ఇద్దరు శ్రమించి గేదే కడుపులో చనిపోయి ఉన్న పిల్లను బయటకు తీసి గేదే ప్రాణాలు కాపాడారు. రూ.80 వేలకు పైగా ఖరీదు చేసే గేదేను అర్ధరాత్రి అని చూడకుండా కాపాడి ఆ కుటుంబాన్ని ఆదుకున్న పశు వైద్యులు డాక్టర్ పద్మని. శంబు లింగం లకు





కృతజ్ఞతలు తెలిపారు. గేదే కదా అని నిర్లక్ష్యం చేయకుండా అర్ధ రాత్రి వరకు శ్రమించి కాపాడిన పశు వైద్యులను ఎంపీపీ ఎనుగు సుదర్శన్ రెడ్డి అభినందించి సన్మానించారు. మానవులకే ప్రాధాన్యత లేని ఈ రోజులలో జంతువుల ప్రాణ రక్షణకు అత్యంత ప్రాధాన్యతనివ్వటం అభినందనీ యమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు వీరిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని కోరారు.

## తిరిగి ఉద్యోగం కల్పించినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు



**వలిగొండ, జూన్ 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎరియా హాస్పిటల్ లో గత 16 నెలలుగా ఔట్ సోర్సింగ్ బేసిస్ లో పనిచేస్తూ గత 14 నెలలుగా జీతాలు ఇయ్యకుండా ఉద్యోగం నుండి తొలగించబడిన ఏడుగురు సిబ్బంది భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని వారం రోజుల క్రితం కలిసి వారి భాదను తెలియజేసారు వెంటనే స్పందించి హెల్త్ కమీషనర్ తో మాట్లాడి వారికి 14 నెలల జీతం ఇప్పించి ఉద్యోగం రీ జాయినింగ్ చేయించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి జీతాలు ఇప్పించి నందుకు తిరిగి ఉద్యోగం కల్పించినందుకు ఎమ్మెల్యేను సన్మానం చేసారు. గత ఎమ్మెల్యే ప్రభుత్వం వారిని పట్టించుకోలేదని కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి వారి సమస్య తీర్చారని ఆనందం వ్యక్తం చేసారు.

## ఇంటెలిజెన్స్ ఎస్ఐ శ్రీశైలంకు ఉత్తమ సేవా పథకం

**హైదరాబాద్, జూన్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్నిపురస్కరించుకొని జూన్ 2 వ తేదీన తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు మహోన్నత సేవా, ఉత్తమ సేవా పథకాలను ప్రకటిస్తుంది. 2024 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 22వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం సేవా పథకాలను ప్రకటించింది. ఇందులో భాగంగా అంబర్ పేట నివాసి హైదరాబాద్ ఇంటెలిజెన్స్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న పగడాల శ్రీశైలం కు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పథకం ప్రకటించింది. శ్రీశైలం హైదరాబాద్ పోలీస్ శాఖలో 1989లో కానిస్టేబుల్ గా జాయిన్ అయ్యారు. విధి నిర్వహణలో భాగంగా ఆయన స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్ విభాగాలలో ఆయన పని



చేశారు. ఆ సమయంలో ఈస్ట్ జోన్ పరిధిలో జరిగిన హత్య కేసులలో నిందితులను పట్టుకోవడంలో కనబరిచిన ప్రతిభను గుర్తించిన పోలీస్ శాఖ 2000 సంవత్సరంలో శ్రీశైలంకు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి కల్పించింది. విధి నిర్వహణలో భాగంగా ఆయన 380 రివార్డులు పొందారు. ఈ సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం 2017సంవత్సరంలో పోలీస్ సేవా పథకాన్ని అందించారు. విధినిర్వహణలో ఆయన చూపిన తెగింపు అంకిత భావాన్ని గుర్తించి పోలీస్ శాఖ 2020లో సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి కల్పించింది. 2024 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పథకానికి పగడాల శ్రీశైలంను ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయనతో పని చేస్తున్న మిత్రులు తోటి ఉద్యోగులు శ్రీశైలంను అభినందించారు.

## కేంద్ర మంత్రి బండిని కలిసిన ఓరుగంటి

**మేడ్చల్, జూన్ 23 (నిఘా న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ నుండి భారీ ఆధిక్యంతో గెలిచి ఇటీవల మోడి మంత్రి వర్గంలో కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన బండి సంజయ్కుమార్ ని బిజెపి నాయకుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ కరీంనగర్ లోని బిజెపి ఎంపి కార్యాలయంలో కలిసి



శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ ఓరుగంటి వెంకటేశ్వర్లు తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి ఆవశ్యకతపై, మేడ్చల్ మెట్రో రైల్, తెలంగాణ బిజెపి-2028 లక్ష్యం గురించి కేంద్ర హోం శాక సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో చర్చించడం జరిగిందని తెలియజేశారు.

# అగ్ని ప్రమాదంలో గోడౌన్ దగ్ధం

- బూడిదైన ఐదు కోట్ల రూపాయల బీడీ ఆకు
- విచారించి తగు చర్యలు చేపట్టాలంటున్న గోడౌన్ యాజమాన్యం

**ఎటపాక, జూన్ 23 (నిఘా న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లాలలోని ఏడుగురాళ్ళపల్లి తాటిలంక వెళ్ళే దారిలో బీడీ ఆకు వ్యాపారం కోసం గోడౌన్ నిర్మించి, సదరు గోడౌన్లో 2021 నుండి బీడీకి ఉపయోగించే తునికాకు నిల్వ ఉంచుతున్నట్లు హైదరాబాద్ లోని మొహదీపట్నంకు చెందిన అబ్దుల్ ముకిమ్, అహ్మద్ అబ్దుల్ నయిమ్లు వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం వారు చింతూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సదరు బీడీ ఆకు ప్రభుత్వ టెండర్ ద్వారా ఫారెస్ట్ డిపార్టుమెంట్ అనుమతులతో కొనుగోలు చేసి కంపెనీల అవసరాల ప్రకారం వివిధ ప్రాంతాలకు విక్రయించడం చేస్తుండేవారని వారు





తెలిపారు. ఈ క్రమంలో పదిహేను తేదీన అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో మా గోడౌన్లో అగ్ని ప్రమాదం జరిగిందని వాచ్మెన్ షేక్ భాజాని ఉదయం ఆరు గంటలకు చరవాణి తెలిపినట్లు అబ్దుల్ ముకిమ్, అహ్మద్ అబ్దుల్ నయిమ్లు వెల్లడించారు. అనంతరం నేను ఏడుగురాళ్ళపల్లి వచ్చి చూడగా మా గోడౌన్ పూర్తిగా కాలి పోయి అందులో నిల్వ ఉంచిన బీడీ ఆకు మొత్తం అగ్నికి ఆహుతి అయిందని, మాకు అందుబాటోలు ఉన్న రికార్డుల ప్రకారం మా గోడౌన్లో సుమారు ఐదు కోట్ల సరుకు కాలి బూడిద అయినట్లు వారు స్పష్టం చేశారు. గోడౌన్లో ఉన్న సరుకు మొత్తంనకు పూర్తి ఆధారాలు ప్రభుత్వ టెండర్ ద్వారా సేకరించిన రికార్డుల ప్రకారం కలవన్నారు. జరిగిన అగ్ని ప్రమాదంపై దర్యాప్తు చేసి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దు మృతి

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే అంటున్న బాధితులు



**పాలేరు, జూన్ 23 (నిఘా న్యూస్):** విద్యుత్ ఘాతంతో ఓ రైతు దుక్కిటేద్దు మృతి చెందిన సంఘటన తిరుమలాయపాలెం మండల పరిధిలోనే ఏనుకుంట తండ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలు బానోత్ లీల, తెలిపిన వివరాల ప్రకారం రోజువారిగానే, లీల ఎద్దును మేత మేపుటకు చేనుకు తోలుకెళ్ళింది. అది మేత మేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి మరణించిందని ఆమె తెలిపారు. దీని ఖరీదు సుమారు 80 వేల రూపాయలు విలువ ఉంటుందని తెలిపారు. అయితే బాధితురాలు ఇది విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే దుక్కిటేద్దు మరణించిందని ఆరోపిస్తున్నది. వ్యవసాయానికి జీవనాధారమైన ఎద్దును మా కుటుంబ సభ్యులలో ఒకరిగా చూసుకున్నామని ఎద్దు మరణించిడంతో కుటుంబములో సభ్యున్ని కోల్పోయినట్టు ఉందని ఆమె తెలిపారు.ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందించాలని బాధిత మహిళ రైతు కోరారు.

# వైభవంగా పోచమ్మ బోనాలు

**ధర్మపురి, జూన్ 23 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పోచమ్మ బోనాలు నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుళ్ళతో, బైండ్ల వారు డోలు వాయిస్తూ ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ ఆలయంలో దేవతకు బోనాలు సమర్పించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని,వర్షాలు కురిసి బాగా పంటలు పండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం సుజాత రవీందర్ రెడ్డి, పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బండారి శ్రీనివాస్,సింగిల్ విండో డైరెక్టర్ మేన్నేని వెంకటేశ్వరరావు, బద్దం తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి, నోముల రాజిరెడ్డి,తిరుపతి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,గూడూరి లక్ష్మణ్, కోయాడ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏదుల్ల. అంజయ్య, మరియు భక్తులు, అన్ని కుల సంఘాల నాయకులు, మహిళలు, యువతి, యువకులు పాల్గొన్నారు.







బీజేపీ సీనియర్ నేత చిగురుపాటి నరేష్ ద్వితీయ కుమారుడి అకాల మరణం. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి పరామర్శించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. గొల్లపూడిలోని బీజేపీ నేత ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చిన మంత్రి సత్య కుమార్.

*-మైలవరం, జూన్ 23 (నిఘా న్యూస్):*

## అడవి పంది మాంసం పట్టివేత: ఇద్దరి అరెస్టు



**మధిర, జూన్ 23 (నిఘా న్యూస్):** విక్రయానికి సిద్ధంగా ఉన్న అడవి పంది మాంసాన్ని మధిర అటవీశాఖాధికారులు ఆదివారం స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారిని విజయలక్ష్మి వివరాలను మీడియాకు వెల్లడించారు. మధిర రేంజ్ పరిధిలోని బోనకల్లు మండలం చొప్పకట్ల పాలెం గ్రామం శివారులో అడవి పందిని వేటాడి మాంసం విక్రయానికి సిద్ధంగా ఉంచారని సమాచారం అందడంతో దాడులు చేశామన్నారు. అడవి పంది మాంసాన్ని విక్రయిస్తూ పట్టుబడిన వారు నాగులవంచ గ్రామానికి చెందిన వెంకన్న, చిరునోమ గ్రామానికి చెందిన మొగిలి అద్దయ్యను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డివైఆర్ఓ వెంకటలక్ష్మి, సూరిబాబు ఎఫ్ బి ఓ, విజయ్, సురేష్, రాజేందర్, ఉపేంద్రయ్య, బీట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# అమ్మ ఒడిని అడ్డంగా మింగేశారు

### అనుమతి లేని పాఠశాల

### పిల్లలను చేర్చి నిధులు కాజేసిన వైనం

**ఎటపాక, జూన్ 23 (నిఘా న్యూస్):** అమ్మ ఒడి గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో ఇది ఒకటి. విద్యార్థుల తల్లిదండ్రులకు చేయూతనిచ్చి బడి ఈడు పిల్లలను కచ్చితంగా బడికి పంపిస్తారని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఓ మంచి పథకం. వాస్తవానికి గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం లబ్ధిదారులకు నేరుగా చేరే విధంగా చేసింది. అదేవిధంగా అమ్మఒడి నిధుల సైతం విద్యార్థుల తల్లిదండ్రుల ఎకౌంట్లోనే జమయ్యాయి. అయితే పాఠశాల నిర్వహణలో భాగంగా జమ అయిన పదిహేను వేల రూపాయిల నుంచి వెయ్యి రూపాయిలను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు ఇవ్వాలని ప్రభుత్వం తెలిపింది. వచ్చిన పత్రి వెయ్యి రూపాయలను ఆయా పాఠశాలల ప్రధానఉపాధ్యాయుల ఖాతాలో జమ చేసి పాఠశాల నిర్వహణకు ఉపయోగించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాలను విద్యార్థుల తల్లిదండ్రులు తూచా పాటించారు. అయితే మండల పరిధిలో అమ్మ ఒడి విషయంలో అవతకవతలు జరిగినట్టుగా సమాచారం. మండల పరిధిలోని ఓ అనుమతి లేని పాఠశాలలో సుమారు అరవైఐదు మంది విద్యార్థులు చదువుతుండగా ఈ అవినీతి రాజా చాకచక్యంగా వ్యవహరించి అమ్మ ఒడిని మింగేశాడని పలువురు చర్చించుకుంటున్నారు. వాస్తవానికి గుర్తింపు లేని పాఠశాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారి ఆ పాఠశాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా వారిని అడ్డం పెట్టుకొని అమ్మఒడిలో అవినీతికి తెరలేపాడు. ఆ పాఠశాలలో చదువుతున్న సుమారు 65 మంది విద్యార్థులను మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో సర్ది వారందరికీ అమ్మఒడి వచ్చేలా చేశారని సమాచారం. వాస్తవానికి చదువుకుంటున్న విద్యార్థులకు అమ్మ ఒడి పథకం రావటం పరిశించతగినదే కానీ అక్రమ మార్గంలో అమ్మఒడి



అనే పథకాన్ని గుర్తింపు లేని ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అక్రమమార్గంలో కట్టబెట్టడమే విమర్శలకు తావిస్తుంది. ఒక విద్యార్థికి సంవత్సరానికి పదిహేను వేల రూపాయల చొప్పున అమ్మ ఒడి పథకం ద్వారా తల్లిదండ్రుల ఖాతాలో జమ అవుతుంది. ఈ పాఠశాలలో చదువుతున్న ఆరవై ఐదు మంది విద్యార్థులను వేరువేరు పాఠశాలలో సర్దటం వలన సంవత్సరానికి తొమ్మిదిలక్షల డెబ్బై ఐదు వేలు ప్రభుత్వం వారి తల్లిదండ్రుల ఖాతాలో జమ చేసింది. అదేవిధంగా ఈ ఆరవై ఐదు వెలు విద్యార్థుల నుంచి వెయ్యి రూపాయిల చొప్పున అరవై ఐదు వెలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వాస్తవంగా చేరాలి. విద్యార్థులందరూ గుర్తింపు లేని పాఠశాలలోని చదువుతున్నప్పుడు పాఠశాల నిర్వహణ కోసం వెయ్యి రూపాయలు చొప్పున తిరిగి ఇచ్చిన డబ్బులు ఎవరి ఖాతాలో జమ అయ్యాయి అన్నది ఇట్లే అర్థం చేసుకోవచ్చు. అదేవిధంగా అమ్మ ఒడి ద్వారా తల్లుల ఖాతాలో జమైన సొమ్మును ఆ తల్లుల దగ్గరే ఉందా లేదా అమాయక తల్లుల నుంచి ముదురు రాజా తన అనుచరుల ద్వారా మింగేసాడా అన్నది ఓ ప్రశ్నగా మారింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరితే ఆ ప్రధానోపాధ్యాయుల యూజర్ ఐడి, పాస్వర్డ్ ద్వారా లాగిన్ అవుతారు. దీనిని పర్యవేక్షించే బాధ్యత మండల విద్యాశాఖ అధికారికి ఉండటం వలన ఆ అధికారి తన పరిధిలోని ఏ పాఠశాలకు సంబంధించిన సమాచారం కొరకైనా ఆ యూజర్ ఐడి, పాస్వర్డ్ ద్వారా లాగిన్ అయ్యే అవకాశం ఉంది. ఈ అధికారికి ఉండే విశేష అధికారంతో అధికార దుర్వినియోగం చేసి ఈ అనుమతి లేని పాఠశాల విద్యార్థులను చేర్చినట్లుగా ఉద్యోగ వర్గాలలో చర్చ నడుస్తోంది. ఈ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వాహనాన్ని సైతం పలుమార్లు తన వ్యక్తిగత అవసరాల కోసం వాడుకున్నాడని, అంతేకాకుండా తన మిత్రులు గాని మరి ఎవరైనా వచ్చినప్పుడు వారికి అదే పాఠశాలలో షడ్ రుచులతో కూడిన విందును ఏర్పాటు చేయాలని ఆదేశించేవారని సమాచారం. యజమాన్యం ఆ అదికారి తీరుతో విసిగి పోయినప్పటికీ లోపాయికార ఒప్పందాలు ఉండడంతో అన్ని మూసుకొని కూర్చుంటున్నారని స్థానికంగా చర్చించుకుంటున్నారు.

## కార్మికుల పక్షాన నిరంతర పోరాటం: మల్లేష్

**రాజేంద్రనగర్, జూన్ 23 (నిఘా న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ లో ఎంటోమోలోజీ విభాగం అధ్యక్షుడిగా ఎన్నో ఏండ్లుగా సేవలు అందించిన మల్లేష్ ఆ యూనియన్ పదవికి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగంలో అధ్యక్షులు కోమ్మగళ్ళ బాలకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 250 మంది ఎంటోమోలోజీ కార్మికులతో కలిసి యూనియన్ లో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన బాలకృష్ణ. ఈ సందర్భంగా కార్మికుల శ్రేయస్సు కోసం బిఆర్ఎస్ కార్మిక విభాగం పనిచేస్తుందని గుర్తించి కార్మికుల సమస్యల పరిష్కారానికి అనునిత్యం పనిచేస్తున్న కార్మిక విభాగం యూనియన్ తో కలసి పని చేసేందుకు యూనియన్ లో చేరడం జరిగిందని మల్లేష్ తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం తాను ఎల్లపుడు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్,ఎల్లం,మల్లేశం, ఔట్సోర్సింగ్ విభాగం నాయకులు సుధాకర్



భూషణం,కృష్ణ శ్రీహరి ఎంటోమోలోజీ కార్మిక నాయకులు శ్రీకాంత్ గౌడ్,శ్రీనివాస్,రాము, స్వర్ణకుమార్ పవన్, దయాకర్ అరుణ్ కుమార్,కిషోర్, అర్జున్, సుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష





**పలమనేరు, జూన్ 23 (నిఘా న్యూస్):** పలమనేరు నియోజకవర్గ సమస్యలపై పలు శాఖల అధికారులతో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హౌసింగ్ , ఐసీడీఎస్ అధికారులతో ఆయన సమీక్షించారు. నియోజకవర్గంలో ఇప్పటిదాకా మంజూరైన గృహాలు వివిధ దశల్లో ఆగిన గృహాల పరిస్థితి తదితర అంశాలను మండలాల వారీగా ఆయన అడిగి తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరై బిల్లులు అందని లబ్ధిదారులకు భవిష్యత్ లో పేదలను ఏవిధమైన చర్యలతో ఆదుకోగలమనే అంశంపై వారితో సుధీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షలో హౌసింగ్ పీడీ పద్మనాభం, డిఈ రమేష్ రెడ్డి, పలమనేరు, గంగవరం, బైరెడ్డి పల్లి,పెద్ద పంజాణి,వి.కోట ఏఈ లు వెంకట రాజు, చంద్ర రెడ్డి, స్వామి దాసు, వెంకటేష్ సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా పలమనేరు ఐసీడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆయన దృష్టికొచ్చిన పలు అంగన్వాడీ కేంద్రాల సమస్యలపై సిడిపీవో ఇందిరా ప్రియదర్శినిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు గీతమ్మ, సరదా,నజ్మ ,సునీత, ద్రాక్షయాని అదేవిధంగా అంగన్వాడీ సంఘ నాయకురాళ్లు జ్యోతి, వెంకటరత్నమ్మ, తదితరులున్నారు.

# పెద్దఅంబర్ పేటలో రుణమాఫీ సంబరాలు

### సీఎం రేవంత్ రెడ్డి

### చిత్రపటానికి పాలాభిషేకం

**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సందర్భంగా శనివారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు చెక్ పోస్ట్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఇందిరా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఏఐసిసి సభ్యులు వల్లే నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ఆరు గ్యారంటిలలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రైతులకు రుణ మాఫీ చేస్తామని చెప్పి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడని సిఎం రేవంత్ రెడ్డి



రైతు పక్షపాతి అని రైతులకు ఎల్లప్పుడు అండగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యరంటీలలో ఇప్పటికే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం,5 వందలకే గ్యాస్, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంటు,10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ అమలు అవుతున్నాయని మిగిలిన పథకాలు కూడా త్వరలో అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుయ్య కృష్ణ చామ కృష్ణారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, దండెం రాజశేఖర్ రెడ్డి, దేవిడి వేణుగోపాల్ రెడ్డి సిద్ధంకి మోహన్ రెడ్డి పసుల రాజేందర్ వద్దేపల్లి విజయెందర్ రెడ్డి గంట శ్రీనివాసరెడ్డి ఇటుకల మహేందర్ రెడ్డి పండుగుల రాజు బొర్ర సురేష్ గంట లక్ష్మారెడ్డి చెరుకూరి జగన్ నర్సింగ్ సంజీవ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# గాండ్ల తెలుకుల ఉద్యోగ ఉపాధ్యాయుల సమావేశం

**తిరుపతి, జూన్ 23 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రథమ కౌన్సిల్ సమావేశ నిర్వహణకై సన్నాహక సమావేశం నిర్వహించుకున్న గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంఘం, ఎజిటియుపిఎస్ఎస్ ఆధ్వర్యంలో గాండ్ల కులస్తులను అభివృద్ధి దిశగా తీసుకొచ్చేందుకు సన్నాహక సమావేశానికి చర్చించడం జరిగినది. ఆదివారం అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రథమ కౌన్సిల్ సమావేశం నిర్వహించునున్న నేపథ్యంలో ఆ సంఘం సన్నాహక కార్యక్రమాన్ని నేడు సంఘ సభ్యులు, నాయకులతో తిరుపతి సత్యనారాయణపురం లోని వి. హెచ్.కే ఫంక్షన్ హాలు లో ఘణంగా నిర్వహించారు. ఈ సమావేశం లో తిరుపతి పరిసర చిత్తూరు,నెల్లూరు జిల్లాల సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ శాశన సభ్యులు బగ్గిడి గోపాల్, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, గాండ్లకుల పెద్దలు నాగేశం,పేరూరు పద్మాకర్, వేలూరు జగన్నాథం పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు బడ్జెట్ గోపాల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ కులం గాండ్ల కులంలో పుట్టిన మనం ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి చెందకపోవడం దురదృష్టకరమని ఇక నుంచైనా మనం అభివృద్ధి దిశగా ముందుకెళ్లాలని మనవాళ్లకు మంచి పదవులు అధిరోహించి అందరిని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం మాట్లాడుతూ ఈ కులంలో చాలావరకు ఉద్యోగులు ఉపాధ్యాయులుగా అనేక రకాల వ్యాపారులుగా అభివృద్ధి చెందినవారు అలాగే అందరినీ అభివృద్ధి దిశగా తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని అందుకు మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ మాట్లాడుతూ సంఘం పోరాడుతుందని సంఘం సమైక్యతకి అందరూ కృషి చేయాలని



వివరించారు. ఉద్యోగుల ఐక్యత కలిగి సమైక్యమై కులాభివృద్ధికి పాటుపడాలని కోరారు. రాష్ట్ర ప్రథమ కౌన్సిల్ సమావేశం కనీసం 30రోజుల వ్యవధి తీసుకొని రాష్ట్ర ప్రథమ కౌన్సిలర్ సమావేశం నిర్వహించాలని రామిశెట్టి,చంద్రశేఖర్,మల్లికార్జున, దుడ్డు గోపి కృష్ణ,ఆర్కార్డు హేమాద్రి, ఆర్కాడు మురళి చెప్పారు. సిపిఐ మురళి మాట్లాడుతూ సంఘ సమావేశం నిర్వహించుకోవడానికి గంధమనేని శివయ్య కళాక్షేత్రం ను ఇవ్వడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. అన్నీ రకాలుగా గాండ్ల కుల ప్రజలకై వారి సేవలకి నేను ఎప్పుడు సిద్ధమని చెప్పారు. కమ్యూనిటి హాలు కోసం మనమందరం కలసి పని చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సమావేశానికి అగు ఖర్చు నిమిత్తం గిరి శ్రీనివాస్ బాలకృష్ణారెడ్డి విరాళాలు ప్రకటించారు. మరియు ఈ కార్యక్రమం విజయవంతం అవ్వాలని సభ్యులందరూ కూడా వారి మాటలలో తెలిపారు. తాలుకా మండల స్దాయిలో సంఘాన్ని పటిష్టం చేసుకోవాలని వక్తలు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఆద్యంతము నడిపించిన ఆర్కాడ్ మురళికి ఏజీటీయూపిఎస్ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా నుంచి ఆర్కాట్ హేమాద్రి,నెల్లూరు జిల్లాల నుంచి రామిశెట్టి,గోపికృష్ణ, ఉటుకూరు మల్లికార్జున్, హరి స్థానికంగా ఉన్న సభ్యులు రమేష్ (మెడికల్) బాలకృష్ణారెడ్డి (మెడికల్) బిఎస్ఎన్ఎల్ మురళి, బాలసుబ్రహ్మణ్యం (మెడికల్) చంద్రశేఖర్(రిటైర్డు విద్యుత్) గవ్వల ప్రసాద్ (రూరల్ వాటర్) డాక్టర్ రామ్మోహన్, హరికృష్ణ(కోపరేటివ్), శేఖర్ (తితిదే), బద్రిజయకుమార్, ఓంకార్ (రైల్వే), వెంకటసుబ్బయ్య (మెడికల్) సుధాకర్ (రిటైర్డ్ ఎస్సై) రెడ్డప్ప సెట్టి, ప్రసాదు (టీచర్) కృష్ణవేణి(నర్సు) రామచంద్రయ్య (టెక్నికల్),జయచంద్ర, బాలాజి(టీచర్) బాలసుబ్రహ్మణ్యం (విద్యుత్) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు హరికి, టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం, తేజశ్రీ గజమాలతో సన్మానించారు.



## నా భూమిలోకి వస్తే చంపేస్తాం అంటున్నారు

### అడబిడ్డ అని చూడకుండా దౌర్జన్యం చేస్తున్నారు



**పలమనేరు, జూన్ 23 (నిఘా న్యూస్):** పలమనేరు రూరల్ మండలం తెల్ల గుండ్లపల్లె గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 239/17ఎ నందు 80 సెంట్ల భూమిని 2018 సంవత్సరంలో కొనుగోలు చేశానని, ఈ భూమి అప్పటినుంచి సాగు చేయడానికి వెళితే అదే గ్రామానికి చెందిన చంగల్రాయప్ప కొడుకులు జగన్నాథం, వెంకటరమణతో బాటు శ్రీనివాసులు,బాలకృష్ణ, కళావతి,పద్మ, లోకేశ్వరి గంగ,సావిత్రమ్మ, సుబ్బమ్మ, అలివేలమ్మ, ఎల్లమ్మ, రంగప్ప, సుభద్రమ్మ, కటపరాజు,రాజేంద్ర, వినోద్ లు కలిసి నేను ఆడబిడ్డ అని కూడా చూడకుండా నాపై దౌర్జన్యం చేస్తున్నారని బాధితురాలు గిరిజ ఆరోపించారు. నా సొంత భూమిచుట్టూ అమర్చిన రాతికూసాలను సైతం ధ్వంసం చేసినారు. అలాగే ఈభూమిలోకి నువ్వు వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆమె అన్నారు. ఈ నేపథ్యంలో తనకు న్యాయం చేయాలంటూ పలమనేరు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు కూడా చేశానని, అంతేకాకుండా కోర్టును ఆశ్రయించి దీనిపై ఇంజక్షన్ ఆర్డర్ కూడా తీసుకున్నామని అయినను నాపై దౌర్జన్యం చేస్తున్నారని, గట్టిగా మాట్లాడితే రాళ్లు,ఆయుధాలతో కొట్టి చంపే ప్రయత్నం కూడా చేశారన్నారు. నాకు,నా బంధువులకు వారినుండి ప్రాణహాని కూడా ఉందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మాకు ఎటువంటి ప్రాణహాని జరిగినా బాధ్యత వారిదేనని అన్నారు. దీనిపై పోలీసు,రెవెన్యూశాఖ అధికారులు చొరవ తీసుకొని నాకు న్యాయం చేయాలని బాధితురాలు గిరిజ మీడియా ముందు వాపోయారు.

# సంవత్సరంలోగా ప్రధాన సమస్యల పరిష్కారం

**• అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు • ఖమ్మం పర్యటనలో మంత్రి పొంగులేటి**





**ఖమ్మం, జూన్ 23(నిఘా న్యూస్):** రాబోయే సంవత్సరంలోపే పాలేరు నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపు తానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలో కైకొండాయి గూడెం, టీఎన్జీవోస్ కాలనీ, సాయి గణేష్ నగర్, సాయి ప్రభాత్ నగర్, నాయుడుపేట, ఆరెంపుల గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో అహర్నిశలు కష్టపడి ఎన్ని ఒడి దుడుకులు వచ్చినా తనను గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణలో న్యాయం జరగలేదని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం రావాలని పేదవారి ప్రభుత్వం తెచ్చుకున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుంది అందరికీ న్యాయం చేస్తామని చెప్పానని తప్పకుండా రాబోయే సంవత్సరం లోపే నియోజక వర్గంలోని ప్రధాన సమస్యలంటిని పరిష్కరించే బాధ్యత తనదని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల్లో పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత తనదని తెలిపారు. తమ హయంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పెన్షన్ లు ఇస్తామన్నారు. లింక్ రోడ్లన్నీ పూర్తి చేయిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో రైతును రాజు చేయాలనే సంకల్పంతో రాబోయే రెండు నెలల్లోనే 31వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయబోతున్నామని మరోమారు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిపక్షాల కాకి గోలను తలదన్నే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. గత ప్రభుత్వంలో ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కృంగి పోయి కొట్టుకు పోయిందని విమర్శించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టాల్సి వస్తుందని తెలిపారు. అదేవిధంగా నాయుడుపేట గ్రామంలో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే రుణమాఫీని స్వాగతిస్తూ ఆరెంపుల గ్రామంలో బండి జగదీష్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తోచిన వ్యాపారం చేసుకోవడం ఉత్తమం



**● నిరుద్యోగ సమస్య నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం**

**● స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్, జూన్ 23 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఏర్పడిన నిరుద్యోగ సమస్యను నిర్మూలించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో భాగంగా ప్రభుత్వం వివిధ ప్రవేట్ కంపెనీలతో చర్చించి, ఐదు వేల మంది యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించే దిశగ వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఆదివారం ఈ మెగా జాబ్ మేళాలో యువతీ యువకులు పాల్గొని తమ తమ విద్యా అర్హత జిరాక్స్ సర్టిఫికెట్లను వివిధ ప్రవేట్ కంపెనీల నిర్వాహకులను అందించగా అర్హులైన వారికి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జెడ్పి ఛైర్మన్ సునీతా రెడ్డి చేతుల మీదుగా నిరుద్యోగులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం వేచి చూడకుండా, ప్రైవేట్ కంపెనీలలో అవకాశాలు వచ్చినా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా వ్యాపారాలలో సైతం దృష్టి పెట్టి, తమకు తోచిన వ్యాపార రంగం ఎంపిక చేసుకోవడం ఉత్తమమని అన్నారు.

# పద్మశ్రీ సకిని రామచంద్రయ్య కన్నుమూత



**కొత్తగూడెం, జూన్ 23(నిఘా న్యూస్):** తెలంగాణ ప్రముఖ కళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య కన్నుమూశారు. గత కొద్దికాలంగా అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్న ఆయన ఆదివారం తుదిశ్వాస విడిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు మండలంలోని కూనవరంలోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. కంచుమేళం-కంచుతాళం వాయిస్తూ ఆదివాసీ తెగల కథలు చెప్పే కళాకారుల్లో చిట్టచివరి వ్యక్తిగా సకిని రాంచంద్రయ్య గుర్తింపు పొందారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రధాన ఘట్టమైన చిలకలగుట్ట నుంచి సమ్మక్కను గద్దెలపైకి తరలించే వేళ సకిని రాంచంద్రయ్య కీలకంగా వ్యవహరించేవారు. కంచుమేళం – కంచుతాళం వాయిస్తూ జానపద గీతాలు పాడేవారు, ఆదివాసీల కథలు సైతం చెప్పడంలో సిద్ధహస్తులు. కేంద్ర ప్రభుత్వం సకిని రాంచంద్రయ్య ప్రతిభను గుర్తించి 2022లో పద్మశ్రీ పురస్కారం అందించి గౌరవించింది.

### ప్రభుత్వ సాయం అందలేదని ఆరోపణలు..

బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి సీఎం కేసీఆర్ సకిని రామచంద్రయ్య పరిస్థితి చూసి చలించిపోయారు. కళాకారుడికి అండగా నిలిచి ఆర్థిక సాయం ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో 426 గజాల ఇంటిస్థలం ఇస్తామని మాట ఇచ్చింది. అదనంగా కోటి రూపాయల నజరానా ప్రకటించింది. కానీ ఆయనకు గత రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన నజరానా, ఇంటి స్థలం నేటికి అందించలేదని సకిని రాంచంద్రయ్య సన్నిహితులు చెబుతున్నారు. ఓవైపు ఆర్థిక సమస్యలు, మరోవైపు అనారోగ్యం బారినపడి మంచంపట్టిన పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రాంచంద్రయ్య నేడు కన్నుమూశారు. ఆయన మరణంపై తెలంగాణ ప్రభుత్వంతో పాటు పలువురు నేతలు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### 12ఏళ్ల నుంచి కళను బతికిస్తూ..

తాతముత్తాతల నుంచి వారసత్వంగా గిరిజన సంప్రదాయ కళను సకిని రామచంద్రయ్య ఓ బాధ్యతగా స్వీకరించారు. ఆయన 12ఏళ్ల వయసులోనే 'డోలి' కళపై మక్కువ పెంచుకుని కళను బతికించారు. కాళ్లకు గజ్జె కట్టి, కంచు తాళం, మేళం చేతపట్టి డోలి వాయిస్తూ కోయలు, గిరిజనుల పుట్టు పూర్వోత్తరాలను పాటల రూపంలో కథలుగా చెప్పేవారు. జాతరలు, ఆదివాసీ పండుగలు, వివాహ శుభకార్యాల వద్ద డోలు వాయిద్యంతో సందడి చేసేవారు. ఎన్నో విషయాలను ఈ తరానికి అర్థమయ్యేలా చెబుతూ కళను బతికించిన ఆయన కన్నుమూయడం తీరని లోటుగా చెప్పవచ్చు.

# పంచాయతీలకు... పైసా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం


**అటకెక్కిన గ్రామాల అభివృద్ధి**

**నిధులు నిల్, పనులు ఫుల్ అంటున్న పంచాయతీ కార్యదర్శులు**




**పాలేరు, జూన్ 23 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక పంచాయతీలకు నిధులు ఇవ్వటంలో కఠినంగా వ్యవహరిస్తుందంట కొత్త ప్రభుత్వం, ప్రత్యేక అధికారుల పాలనలో గత ఆరు నెలలుగా పైసా కూడా పంచాయతీలకు ఇవ్వలేదు అంటున్నారు కార్యదర్శులు. పంచాయతీలకు నిధులు సమకూర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, పల్లెల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందంటున్నారు. నిధులు లేకుండా పల్లెల్లో అభివృద్ధి ఎలా సాధ్యమని, మాకు ఇచ్చే జీతాలు మా కుటుంబ పోషణ కేసరిపోవట్లేదని అలాంటప్పుడు గ్రామాల అభివృద్ధికి పైసలు ఎక్కడి నుంచి వస్తాయని అంటున్నారు కార్యదర్శులు. ప్రతి పంచాయతీకి మూడు మార్గాలలో ఆదాయం సమకూరుతుంది. అందులో మొదటిదైన సొంత ఆదాయ వనరులతో సమకూర్చే ఆదాయం చాలా తక్కువగా ఉంటుంది. ఆస్తి పన్ను కూడా వసూలు కాదు, చిన్న పంచాయతీలకు సొంత నిధులతో సమకూరేది నామమాత్రంగా ఉంటుంది. వృత్తి పన్ను, ఆస్తులు రిజిస్ట్రేషన్ ఇతర వాటి ద్వారా కొంత సమకూరుతుంది, అవి మెంటినెన్స్ కర్చులకే సరి పోవట్లేదని చెప్తున్నారు. జీపిలో నిధులు లేక మల్టీ పర్పస్ వర్కర్లకు కూడా జీతాలు ఇవ్వట్లేదని, ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వకుంటే పల్లె ప్రభుత్వాల ఖర్చుకు కళ్లెం పడుతుందని, అంతేకాకుండా పల్లెల మనుగడ కూడ కష్టమేనని అభిప్రాయపడుతున్నారు. కొన్ని గ్రామాలలో అభివృద్ధికి ప్రణాళికలు రచించు కోని నిధుల కోసం ఎదురు చూస్తున్నప్పటికీ ప్రభుత్వం నిధులను మంజూరు చేయలేక పోతుందని, ఉన్న ఖాతాలు ఇప్పటికే ప్రభుత్వం ఖాళీ చేసిందని తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్యదర్శులపై భారం మోపకుండా తక్షణమే పంచాయతీలకు నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.

# నిర్మాణాలు జరిగేటప్పుడు ఏం చేశారు : ప్రియాంక



**విశాఖపట్నం, జూన్ 23 (నిఘా న్యూస్):** యండాడలో వైసీపీ నూతన కార్యాలయానికి జీవీఎంసీ అధికారులు నోటీసులు అంటించడంతోపాటు పార్టీకి చెందిన అనేక కార్యాలయాలపై అధికారులు అక్రమ నిర్మాణాలంటూ చర్యలు తీసుకుంటున్నారని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక దండి అన్నారు. కట్టడాలు జరుగుతున్నప్పుడు అధికారులు ఏం చేశారని, అధికారం లో ఉన్నంత మాత్రాన అక్రమంగా కట్టినా అధికారులు పట్టించుకోరా అని ప్రశ్నించారు.

# శంషాబాద్ లో చిరుత

**సిసి ఫుటేజీలో గుర్తింపు**



**శంషాబాద్, జూన్ 23 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఘన్సిమియాగూడ గ్రామంలో లేగ దూడ, కుక్కపై చిరుత దాడి చేసిన విషయం తెలిసిందే. గ్రామంలో చిరుత ఆనవాళ్లను గుర్తించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వగా వారు స్థలాన్ని పరిశీలించారు. అయితే గ్రామంలోని సీసీ ఫుటేజీలో చిరుత సంచరించిన దృశ్యాలు రికార్డయ్యాయి. చిరుత సంచరిస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# కాంగ్రెస్‌లో చేరనున్న గంగుల..?

**కరీంనగర్, జూన్ 23 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలేలా కనిపిస్తోంది. కాంగ్రెస్‌లోకి మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ చేరనున్నట్లు తెలుస్తోంది. ఇదే అంశాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కూడ ముందే వెల్లడించారు. కొన్నిరోజులుగా గంగుల కాంగ్రెస్‌లో చేరుతారంటూ ప్రచారం జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కూడా కాంగ్రెస్‌లో గంగుల చేరుతున్నారని చర్చ జరిగింది. ఇప్పుడు కవ్వంపల్లి ప్రెస్‌మీట్‌లో కూడా చెబుతుండడంపై చేరిక వాస్తవమేనంటూ ప్రచారం సాగుతోంది.



# ఆలయాల ఈవోలను బదిలీ చేయండి



**సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ**

ఉప్పల్, జూన్ 23 (నిఘా న్యూస్): ఉప్పల్ నియోజకవర్గంలోని ఆలయాల్లో ఏళ్ల తరబడి ఈవోలుగా కొనసాగుతున్న వారిని వెంటనే బదిలీ చేయాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి కోరారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖని పరమేశ్వర్ రెడ్డి కలిసి ఈవోల పని తీరు బదిలీల గురించి వివరించారు. నియోజకవర్గంలోని ఆలయాలలో ఈవోలు ఏళ్ల తరబడి కొనసాగుతున్నట్టుగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కొత్తవారికి అవకాశం ఇవ్వకుండా పాతుక పోయారని గుర్తు చేశారు. ఈ విధంగా ఉండటంతో ఆలయాల వద్ద సరైన వాతావరణం లేక పోవడంతో భక్తులు సైతం ఇబ్బందులు పడుతున్నట్టుగా తెలిపారు. ఈ విధానానికి చెక్ పెట్టి కొత్తవారికి అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. మంత్రి కొండ సురేఖ సానుకూలంగా స్పందించారు. వెంటనే ఈవోల బదిలీకి రంగం సిద్ధం చేయాలని సంబంధిత విభాగం అధికారులకు ఆదేశించారు .కార్యక్రమంలోమైనంపల్లి హనుమంతరావు, పరమేశ్వర్ రెడ్డి భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమజంట వ్యవహారంలో.. ఉప్పల్ సీఐపై వేటు ఎస్సై శంకర్ సస్పెండ్







**ఉప్పల్, జూన్ 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లో ప్రేమ జంటను వేధించిన కేసులో నిందితుల పైన పిట్టి కేసు నమోదు చేసి డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపణలో ఎస్సై శంకర్ ను సస్పెండ్ చేయగా, ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిని సిపి ఆఫీస్ కు అటాచ్ చేశారు. ఉప్పల్ సీఐగా డి.ఐ.మన్మధ కుమార్ ఇంచార్జి తీసుకున్నారు. ఈ కేసులో నిర్లక్ష్యంగా ఉన్నారని ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై కూడ బదిలీ వేటు సీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే ఈ నెల 14న ఉప్పల్ భాగయత్ లో ప్రేమజంట రాత్రి సమయంలో కారులో ఉండగా పీర్జాదిగూడ కార్పొరేటర్ తమ్ముడు అమర్ తో పాటు మరో నలుగురు మారుతీ, ఉదయ్, రామ్ చరణ్, శశవళిలు వారి వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెడతామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో ఆ యువకుడు ఉప్పల్ సెక్టార్ ఎస్సై శంకర్ కు ఫిర్యాదు చేశాడు. దీంతో పోకిరీలపై పిట్టి కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఐతే ఈ కేసులో నిందితుల వద్ద డబ్బులు తీసుకొని వారికి సహకరించారని బాధితులు డిసిపిని ఆశ్రయించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని ఉప్పల్ ఎస్సై శంకర్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేయగా, సీఐ ఎలక్షన్ రెడ్డి ని సీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు.

# జులై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతు

**వంగూరి ఆనందరావు**



**పాలేరు, జూన్ 23(నిఘా న్యూస్):** జులై ఏడవ తేదీన వరంగల్లు జిల్లా కేంద్రంలో నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాతు ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి వంగూరి ఆనందరావు, పిలుపునిచ్చారు. ఆదివారం తిరుమలపాలెం మండల కేంద్రంలో పాలేరు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు చింతిరాల నాగభూషణం మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆనందరావు మాదిగ స్పష్టం చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జూన్ 30వ తేదీ లోపున పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లి కూసుమంచి తిరుమలపాలెం ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లో మాదిగల ఆత్మగౌరవ కవాతు ర్యాలీలను నిర్వహించాలని పిలుపునిచ్చినారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మాదిగ పల్లెలో ఉన్న గ్రామాలలో మాదిగల ఆత్మగౌరవ ప్రత్యేక జెండా ఆయన దండోరా జెండాలను జూలై ఆరో తేదీ నాటికి ఆయా గ్రామాలలో జెండాలు ఎగరేసుకొని జులై ఏడో తేదీన వరంగల్లో నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ ర్యాలీకి సంసిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చినారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎంఎస్పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ ర్యాలీని దేశ చరిత్రలోనూ ప్రపంచ చరిత్రలోనూ చిరస్థాయిగా నిలిచి పోబోతుందని ఈ సందర్భంగా ఆనందరావు స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర సీనియర్ నాయకులు బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పైడి కత్తుల ఈదయ్య, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా మండల నాయకులు కనకం జనార్ధన్, తోళ్ళ వెంకన్న, తోళ్ళ సురేష్, పగిడిపల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com